بِسۡمِ اللّٰہِ الرَّحۡمٰنِ الرَّحِیۡمِ    نَحۡمَدُہٗ وَنُصَلِّیۡ عَلٰی رَسُوۡلِہِ الۡکَرِیۡمِ    وَعَلٰی عَبۡدِہِ الۡمَسِیۡحِ الۡمَوۡعُوۡدِ

وَلَقَدۡ نَصَرَکُمُ اللّٰہُ بِبَدۡرٍ وَّاَنۡتُمۡ اَذِلَّۃٌ (ఆలె ఇమ్రాన్:124)

**సంపాదకులు:** సయ్యద్ రసూల్ నియాజ్

**ఉపసంపాదకులు:** ముహమ్మద్ అక్బర్

సంపుటి 4 సంచిక 36

వార్షిక చందా 500/-రూ॥

# బదర్

తెలుగు వార పత్రిక

Weekly BADAR Qadian Telugu

www.akhbarbadrqadian.in

**05 సెప్టెంబర్ 2019, 05 ముహర్రమ్ 1441, హి.ఖ, 05 తబూక్ 1398, హి.శ.**

## అహ్మదియ్యా వార్తలు

సయ్యద్నా హజ్రత్ అమీరుల్ మోమినీన్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్, అల్లాహ్ తాలా దయతో క్షేమంగా యున్నారు. **(అల్ హందులిల్లాహ్)**

జమాఅత్ సభ్యులు హుజూరె అన్వర్ గారి ఆయురారోగ్యముల కొరకు, ఉన్నత ఆశయ సాధనలు మరియు వారి ప్రత్యేక రక్షణకై దుఆలు చేయగలరు. అల్లాహ్ తాలా అనుక్షణం హుజూర్ ను రక్షించుచూ దైవదూతలతో సహాయ, సహకారములు అందించుగాక! *(ఆమీన్).*

اَللّٰھُمَّ اَیِّدۡ اِمَامَنَا بِرُوۡحِ الۡقُدُسِ
وَبَارِکۡ لَنَا فِیۡ عُمُرِہٖ وَاَمۡرِہٖ

## పవిత్ర ఖుర్ఆన్ బోధనలు

وَاَطِیۡعُوا اللّٰہَ
وَالرَّسُوۡلَ
لَعَلَّکُمۡ تُرۡحَمُوۡنَ○

" మీరు అనుగ్రహము పొందుటకు అల్లాహ్‌కు, ప్రవక్తకు విధేయులై యుండుము."

(ఆలే ఇమ్రాన్: 133)

మన ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లంకు అన్ని రకాల అద్భుతాలు, మహిమలు అనుగ్రహించడం జరిగింది. వారి ఔదార్యాన్ని గూర్చి మనం ఏం వర్ణించగలము. ఏ కోణంలో చూసినను అనేక అద్భుతలు మనకు వారిలో కనిపిస్తూనే ఉంటాయి. మూడు రకాల అద్భుతాల సమ్మేళనం కూడ వారి (స)కి అనుగ్రహించబడింది. బాహ్య మహిమలకు ఉదాహరణ, చంద్రుడు రెండు ముక్కలు కావడం, ఇతర మహిమలు 3000లకు పైగానే ఉన్నాయి.

**ఉపదేశము: హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం**

**ధార్మికతలో రకాలు:-**

ధార్మికతలో అనేక రకాలు గలవు. గర్వం, స్వార్థం, అక్రమ సంపాదనల నుండి దూరముండుట, చెడు లక్షణాలను వదిలివేయుట ఇవన్నియు ధార్మికతలోని రకాలు. సద్గుణాలు ప్రదర్శించు వ్యక్తికి శత్రువు కూడ మిత్రువగును. అల్లాహ్ తాలా ఇలా తెలిపెను. ఇద్ఫఅ బిల్లతి హియ అహ్సను (మోమినూన్:97) ఈ ఆదేశము మనకు ఏమి బోధిస్తుందో ఒక్కసారి ఆలోచించండి. ఈ ఆదేశములో అల్లాహ్ తాలా తెల్పు బోధన ఏమిటనగా, ఒకవేళ ప్రత్యర్థి నిన్ను దూషించినను నీవు అతనిని తిరిగి దూషించకుండా సహనంను పాటించుము. అందుకు ఫలితముగా అతడు నీ గొప్పధనాన్ని తెలుసుకొని అతడే స్వయముగా తన తప్పును తెలుసు కొనును. నీవు అతనికి ప్రతీకారం క్రింద ఇచ్చు శిక్షకంటే అప్పుడు అది చాలా పెద్ద శిక్ష అవుతుంది. క్షణికావేశంలో మానవుడు ప్రాణాలు తీయు టకు కూడ సిద్ధపడును. కాని మానవత్వపు ఉద్దేశం, ధార్మిక లక్ష్యము ఇది కాదు. ఉత్తమ లక్షణాపు గొప్పతనాలు అతినీచమైన వ్యక్తిని కూడ ప్రభావితం చేయును. ఒక కవి ఎంతో గొప్ప మాటను తెలిపెను.

లుత్ఫ్ కున్ లుత్ఫ్ కే బేగాన షూద్c హల్కా బగోష్.

ప్రవక్తలు అలైహిముస్సలాంలను వ్యతిరేకించు దుష్టులు, ప్రత్యేకించి మన ప్రియతమ ప్రవక్త నబీయే కరీం సల్లల్లాహు అలైహి వసల్లంను వ్యతిరేకించు వారు అద్భుతాల ప్రదర్శనల వలన, మహిమ గల సంకేతముల వలన విశ్వసించలేదు. వారు ఆc హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం సద్గుణాలను అధ్యాయణం చేసిన తరువాతయే వారి సత్యత్యను కొనియాడిరి. అధికారబలం చూపని అద్భుతాలను సద్గుణాల ప్రభావం చూపుతుంది. అందుకే అల్ ఇస్తిఖామతు ఫౌఖల్ కరామతి అని పేర్కొనడం జరిగింది. ప్రయత్నించు చూడుము, సహనం ఎలాంటి ప్రభావంను చూపుతుందో నీవే స్వయముగా తిలకించుము. ఇలాంటి అద్భుతాల వైపు కొందరు కూడ శ్రద్ధ చూపడం లేదు, ప్రత్యేకించి నేటి కాలంలో. కాని ఎకక్కడైన ఒక మంచి వ్యక్తి ఉన్నాడని తెలిసినచో అతని వైపు ప్రజలు ఏ విధముగా ఆకర్షితులవుతారో ఈ విషయం కూడ ఎవరికి తెలియనిది కాదు. అద్భుతాలు, సంకేతాలు చూసి ఎలాంటి ప్రయోజనం, సంతృప్తిని పొందని వారిపై కూడ సద్గుణాలు ప్రత్యేకమైన ప్రభావంను చూపుతాయి. మరొక విషయమేమనగా కొందరు బాహ్యమైన అద్భుతాలను, సంకేతాలను చూసి విశ్వసిస్తుంటారు, మరి కొందరు వాస్తవాలను, నిజానిజాలను చూసి విశ్వసిస్తుంటారు. కాని అనేకులు విశ్వసించడానికి కారణం మాత్రం సద్గుణాలు, సత్ప్రర్తనలు చూసి సంతృప్తి పొందడం వలనే.

**మన ప్రవక్త సల్లల్లాహు అలైహి వస్సలాం మహిమలు:-**

అందుకోసమే మన ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లంకు అన్ని రకాల అద్భుతాలు, మహిమలు అనుగ్రహించడం జరిగింది. వారి ఔదార్యాన్ని గూర్చి మనం ఏం వర్ణించగలము. ఏ కోణంలో చూసినను అనేక అద్భుతలు మనకు వారిలో కనిపిస్తూనే ఉంటాయి. మూడు రకాల అద్భుతాల సమ్మేళనం కూడ వారి (స)కి అనుగ్రహించబడింది. బాహ్య మహిమలకు ఉదాహరణ, చంద్రుడు రెండు ముక్కలు కావడం, ఇతర మహిమలు 3000లకు పైగానే ఉన్నాయి. విజ్ఞాన, వివేకవంతమైన మహిమలతో పవిత్ర ఖుర్ఆన్ మొత్తం నిండియున్నది. ఆ అద్భుతాలు ఎల్లప్పుడు నూతనముగా, క్రొత్తగా ఉంటాయి. సద్గుణాల మహిమలే కాకుండా, స్వయముగా మన ప్రియతమ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఉనికి కూడ ఇన్నక ల అలా ఖుల్కిన్ అజీమ్ (ఖలమ్:5) కు అనుగుణముగా గలదు. పవిత్ర ఖుర్ఆన్ తన వైభమునకు సాక్ష్యముగా వ ఇన్ కున్తుమ్ ఫి రైయిబ మిమ్మా నజ్జల్నా అలా అబ్దినా ఫఅతు బి సూరతిన్ మిన్ మిస్లిహి (బఖ్రాహ్: 24) అని తెల్పినది. ఈ అద్భుతాలు ఆధ్యాత్మికతమైనవి. ఏ విధముగానైతే ఏకేశ్వరత్వంనకు నిదర్శనాలు గలవో, అదే విధముగా ఖుర్ఆన్‌లో వివేకత, వివరణ, విశ్లేషణలు గలవు. అందుకు ఉదాహరణను సృష్టించుట మానవ సామర్థ్యాలకు అతీతము. మరొక చోట ఈ విషయమును ల ఇ నిజ్ తమఅ తిల్ ఇన్సు వ జిన్ను అలా అన్ యఅతూ బి మిస్‌లి హాజల్ ఖుర్ఆని లా యఅతూన బి మిస్‌లిహి. (బనీ ఇస్రాయీల్: 89)

(మల్ఫూజాత్ సంపుటి 1, పుట 69).

**125వ వార్షిక బహిరంగ సభ, ఖాదియాన్**

సయ్యద్నా హజ్రత్ అమీరుల్ మోమినీన్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ 125వ జల్సా సాలాన ఖాదియాన్ కొరకు 27, 28, 29, డిసెంబర్ 2019 ( శుక్ర, శని, ఆది వారాలు) తేదీలను నిర్ధారించిరి, కావునా జమాఅత్ సోదరులు నేటి నుండే ప్రార్థనలు చేయుచు ఈ శుభకరమైన జల్సాలో పాల్గొనుటకు ప్రయత్నించవలెను. అల్లాహ్ తాలా మనందరికి ఈ ధార్మిక సమావేశము నుండి లాభము ఘడించుటకు భాగ్యము కల్గించు గాకా! ఈ జల్సా అన్ని విధాల సాఫల్యము పొందుటకు, సజ్జనులు మార్గదర్శనము పొందుటకు ప్రార్థనలు చేయగలరు. జజాకుముల్లాహ్. ( నాజిర్ ఇస్లాహ్ వ ఇర్షాద్, ఖాదియాన్)

జమీల్ అహ్మద్ నాసిర్, ప్రింటర్ పబ్లిషర్ గారు ఫజ్లె ఉమర్ ప్రింటింగ్ ప్రెస్ ఖాదియాన్‌లో ముద్రించి అఖ్బారె బదర్ ఖాదియాన్ కార్యాలయము నుండి ప్రచురించిరి. ప్రోపరైటర్, నిగ్రాన్ బదర్ బోర్డ్ ఖాదియాన్

ఒక అహ్మదియ్య ముస్లింగా జన్మించడం లేదా తమకు తాము అహ్మదీయులమని చెప్పుకున్నంత మాత్రము సరిపోదు.

హ(జత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం తమను విశ్వసించువారితో ఎంతో ఆవేదనతో బైఅత్ నిబంధనలను ఎంతో బాధ్యాతయుతముగా పూర్తి చేయగలరని సూచించిరి. తద్వారా మనం నిజమైన అహ్మదీయులుగా పరివర్తనం చెందవచ్చును. ఇలాంటి ఉదేశాలను మనం ఎల్లప్పుడు మన ముందు ఉంచుకోవలెను. ఇవే మన ఆధ్యాత్మిక శిక్షణకు మూలకారణాలు. వీటి ద్వారనే మనం ధార్మిక అవగాహనను పెంచుకోగలము. వీటి ద్వారానే మనం దేవుని సాన్నిహిత్యమును పొందు మార్గములను అన్వేషించగలము. వీటి ద్వారానే మనం మన విశ్వాసాన్ని, ఆచరణలను పటిష్టం చేసుకోగలము. ఫలితముగా దేవుని సాన్నిహిత్యమును పొందగలము.

మనం ఆం హ(జత్ సల్లల్లాహు అలైహి వసల్లంను పూర్తి స్థాయిలో అనుసరించునట్టి మరియు ఇస్లాంపై జరుగుదాడులను ఎదుర్కొనుచు ఇస్లాం వైభవమును మరల పునరుద్దరింప జేయు హ(జత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంను విశ్వసించాము అనే వాస్తవంపైనే సంతృప్తి చెందకూడదు. మనం మన శక్తి సామర్థ్యాలన్నింటిని పూర్తి స్థాయిలో ఖర్చు చేస్తూ మన ఆధ్యాత్మిక స్థితిని, మన ప్రార్థనల స్థాయిని అల్లాహ్ తాలా మన నుండి ఆశించిన స్థాయికి తీసుకవెళ్ళుటకు ప్రయత్నించ వలెను.

సెరలేవన్ 56వ జల్సా సాలాన సమయంలో హుజూరు గారి సందేశము:

ప్రియమైన సిరలేవన్ అహ్మదియ్య ముస్లిం సోదరులకు....

అస్సలాము అలైకుం వరహ్మతుల్లాహి వబర్ ఖాతహు.

మీరు మీ 56వ జల్సా సాలానను 8,9,10 ఫిబ్రవరి 2019న నిర్వహించు కొనుచున్నందుకు నేను సంతోషిస్తున్నాను. అల్లాహ్ తాలా మీ జల్సాను అన్ని విధాలుగా విజయవంతం చేయాలని, ఈ ప్రత్యేకమైన, విశిష్టమైన ధార్మిక సమావేశములో పాల్గొను ప్రతి ఒక్కరికి అల్లాహ్ తాలా యొక్క ప్రత్యేక అనుగ్రహములు, శుభములు చేకూరాలని నేను దుఆ చేయుచున్నాను.

ఇక్కడ గుర్తుంచుకోవలసిన విషయమేమనగా, ఒక అహ్మదియ్య ముస్లింగా జన్మించడం లేదా తమకు తాము అహ్మదీయులమని చెప్పుకున్నంత మాత్రము సరిపోదు. హ(జత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంను విశ్వసించడం నిశ్చయముగా అహ్మదియ్యత్ వైపు మొదటి అడుగు వేయడమే అయినప్పటికి ఒక ఆదర్శవంతమైన అహ్మదీయుడిగా మారుటకు చాలా శ్రమించవలసి ఉంటుంది. అందుకోసం ఒక అహ్మదీ పట్ల ఏ ఏ విశ్వాసాలు గలవో వాటిని పూర్తి శ్రద్ధతో, క్రమ బద్ధముగా ఆచరించవలసి ఉంటుంది.

హ(జత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఎంతో స్పష్టముగా ఇలా తెల్పినారు: బైఅత్ యొక్క అర్థమేమనగా తమను తాను అల్లాహ్ తాలాకు అర్పించుకోవడం.

అల్లాహ్ తాలా మనకు గొప్ప ఉపకారంను చేస్తూ హ(జత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంను విశ్వసించు భాగ్యమును మనకు కల్పించినాడు. వీరిని గూర్చి ఆం హ(జత్ సల్లల్లాహు అలైహి వసల్లం " మన మహ్దీ" అని సంబోధించిరి. ఈ ప్రేమ, సాన్నిహిత్యపు ఉన్నత అభిమానంను ఆం హ(జత్ సల్లల్లాహు అలైహి వసల్లం గారు హ(జత్ మసీహ్ మౌవూద్ మహ్దీయే మౌవూద్‌కే ప్రత్యేకించిరి. వీరు చివరికాలంలో ఇస్లాంను పునరుద్దరింప జేయుటకు, శాంతిని స్థిరపర్చుటకు ప్రపంచములో అవతరించవలసి యుండెను.

హ(జత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం తమను విశ్వసించువారితో ఎంతో ఆవేదనతో బైఅత్ నిబంధనలను ఎంతో బాధ్యాతయుతముగా పూర్తి చేయగలరని సూచించిరి. తద్వారా మనం నిజమైన అహ్మదీయులుగా పరివర్తనం చెందవచ్చును. ఇలాంటి ఉదేశాలను మనం ఎల్లప్పుడు మన ముందు ఉంచుకోవలెను. ఇవే మన ఆధ్యాత్మిక శిక్షణకు మూలకారణాలు. వీటి ద్వారనే మనం ధార్మిక అవగాహనను పెంచుకోగలము. వీటి ద్వారానే మనం దేవుని సాన్నిహిత్యమును పొందు మార్గములను అన్వేషించగలము. వీటి ద్వారానే మనం మన విశ్వాసాన్ని, ఆచరణలను పటిష్టం చేసుకోగలము. ఫలితముగా దేవుని సాన్నిహిత్యమును పొందగలము. ఇంతటి ఖజాన ఉన్నప్పటికి కూడ మనం వాటి నుండి ప్రయోజనం పొందలేక పోయినచో నిశ్చయముగా దురదృష్టముగా భావించబడును. కావున ప్రతి వ్యక్తి హ(జత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఉపదేశాలను మార్గదర్శనం కోసం పఠించి, వాటిని అర్థం చేసుకొని, అందుకు అనుగుణముగా నడుచుకోవడం ప్రతి జమాఅత్ సభ్యుని బాధ్యత. తద్వారా వారు హ(జత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఆశించిన ఉన్నత ఆధ్యాత్మిక ప్రగతిని చేరుకోవచ్చును.

హ(జత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం పై " ఇన్నల్లాహ మ అల్లజీన అత్తఖౌ వల్లజీన హుం మోసినూన్ " (అన్నహల్: 129) అను దైవవాణి పదే పదే అవతరించినది. అనగా అల్లాహ్ తాలా ధార్మికతను అనుసరించు వారి పక్షమున, వారి సహాయము కొరకు నిలబడును. హ(జత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం మరల ఇట్లనిరి.

" బహుశా ఈ దైవవాణి నాపై రెండు వేల సార్లు అవతరించి ఉండ వచ్చును. ఇందుకు గల ముఖ్యకారణం, జమాఅత్ సభ్యులు కేవలం మేము ఈ జమాఅత్‌లో చేరినామనే విషయంపైనే సంతోషించకూడదు. లేదా నామమాత్రపు విశ్వాసంతో సంతృప్తి చెందినామని భావించ కూడదు. స్వచ్ఛమైన ధార్మికతను, పుణ్యాకార్యములను అనుసరించినప్పుడే దేవుని సహాయ సహకారములు అందును అనే విషయము జమాఅత్ సభ్యులుకు తెలియాలి."

మనపై అనగా ఎవరైతే హ(జత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం బైఅత్ చేశామని ప్రకటించుకుంటారో వారిపై గల తప్పని విధి ఏమనగా, మనం కేవలం వారి పదాలను చదవడం, వినడం కాకుండా, వాటికి అనుగుణముగా ఆచరిస్తూ తమ ఆధ్యాత్మిక స్థితిని హ(జత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఆశించిన స్థాయికి చేర్చుకోవలెను. అన్నింటిని మించిన మరో ముఖ్యవిషయమేమనగా, మనం అల్లాహ్ తాలాతో ఒక వ్యక్తి గతమైన అనుబంధాన్ని పెంచుకోవలెను. తమ ఆధ్యాత్మిక స్థితిని మెరుగు పర్చుకోవలెను. క్రమం తప్పకుండా తమ ఆచరణలను చక్కదిద్దుకోవలెను. జమాఅత్ సందేశమును వ్యాపింపజేయుటకు నూతన మార్గములను అన్వేషించవలెను. అంతేగాని కేవలం మనం ఆం హ(జత్ సల్లల్లాహు అలైహి వసల్లంను పూర్తి స్థాయిలో అనుసరించునట్టి మరియు ఇస్లాంపై జరుగుదాడులను ఎదుర్కొనుచు ఇస్లాం వైభవమును మరల పునరుద్దరింప జేయు హ(జత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంను విశ్వసించాము అనే వాస్తవంపైనే సంతృప్తి చెందకూడదు. మనం మన శక్తి సామర్థ్యాలన్నింటిని పూర్తి స్థాయిలో ఖర్చు చేస్తూ మన ఆధ్యాత్మిక స్థితిని, మన ప్రార్థనల స్థాయిని అల్లాహ్ తాలా మన నుండి ఆశించిన స్థాయికి తీసుకవెళ్ళుటకు ప్రయత్నించ వలెను. అన్ని రకాల చెడలన్నింటిని విడనాడుతూ, పూర్తి విశ్వాసంతో సత్కార్యయములను ఆచరించవలెను.

అల్లాహ్ తాలా మనందరికి హ(జత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం శుభప్రదమైన ఉపదేశాలను, హితోపదేశాల వైపు ఆసక్తి కల్గించుగాకా!, మీ జల్సాను కూడ అన్ని విధాలుగా విజయవంతం చేయును గాకా!, మీ అందరికి బైఅత్ బాధ్యతలను నెరవేర్చు భాగ్యమును ప్రసాదించుగాకా!, మీమ్ములను ఎల్లప్పుడు ఖిలాఫత్ వ్యవస్థ పట్ల విధేయతతో నుంచును గాకా!, అల్లాహ్ తాలా మీ జీవితాలలో స్వచ్ఛమైన మార్పును తీసుకవచ్చి మిమ్ములను సత్కార్యములలో, ధార్మికతలో, మానవత్వపు సేవలో అభివృద్ధి చేయును గాకా!, అల్లాహ్ తాలా మీ అందరిని అనుగ్రహించుగాకా!

(ఆమీన్).

# జుమా ప్రసంగము

అల్లాహ్ తాలా నేడు మనకు మరొక సారి జల్సా సాలాన యు.కేలో పాల్గొను భాగ్యమును కల్పించినాడు. గత నెలలో జర్మని యొక్క జల్సా సాలాన నిర్వహించడం జరిగింది. అదే విధముగా ప్రపంచ దేశాలలో పెద్ద దేశము, పాశ్చాత్య దేశములైన కెనడా మరియు అమెరికాలో కూడ గత నెలలోనే జల్సా సాలాన నిర్వహించడం జరిగింది. ప్రపంచ ఇతర దేశాలలో కూడ జల్సా సాలానలను నిర్వహించడం జరిగింది.

అల్లాహ్ తాలా అనుగ్రహముతో ఖిలాఫత్ కేంద్రం ఇక్కడికి మార్చబడి, ఖలీఫా ఆధ్వర్యంలో జల్సాలు నిర్వహించబడు చున్నందున యు.కేలో నివాసముంటున్న యువతి, యువకులు, బాలబాలికలు, వయోవృద్ధులు అందరు గత 35 సంవత్సరాలుగా జల్సా నిర్వాహణ బాధ్యతలు చేపట్టుచున్నారు, వారి వారి ఢ్యూటీలను ఎంతో సంతోషముగా నెరవేర్చుతున్నారు.

ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం అల్లాహ్‌ను మరియు ప్రళయ కాలంను విశ్వసించు వారికి బోధించిన మూడు విషయాలు ఒకరు మరొకరి హక్కులను నెరవేర్చు అంశాలకు సంబంధించినవి. సమాజాన్ని శాంతి యుతముగా మార్చునట్టి అంశాలు. మొదటి విషయమేమనగా మంచి మాటలు మాట్లాడవలెను లేదా నిశబ్ధముగా ఉండవలెను. అనవసరపు విషయాలు మాట్లాడకూడదు, అశాంతిని ఏర్పర్చకూడదు, కలహాలు సృష్టించకూడదు. ఒక విశ్వాసి చెడుమాటలు, అనవసరపు విషయాలు మాట్లాడడు.

ఇక్కడికి వచ్చిన వారిలో అధికులు కేవలం అల్లాహ్ కొరకు వచ్చినవారే. ఈ ఆలోచనతోనే జల్సాలో పాల్గొనవలెను. వారు కేవలం దేవుని ప్రీతి పొందాలనే ఉద్దేశాన్ని మాత్రమే కల్గి యుండాలి. ధార్మిక, ఆధ్యాత్మిక, విజ్ఞాన దాహాన్ని తీర్చుకొనుటకు వచ్చువారై ఉండాలి. లేదా తీర్చుకొనుటకు ప్రయత్నించుటకై రావలెను. నేను ముందుగా తెల్పినట్లు ఈ లక్ష్యముతోనే రావలెను. కావున ఇలాంటి సమావేశాలలోనే పరస్పర పరిచయాలను చక్కదిద్దుకోవాలి. ఈర్ష్య, ద్వేషాలను దూరం చేసుకోనుటకు ప్రయత్నించవలెను.

మరలజల్సా ప్రాంగణంలో కూర్చొనువారికి నేను పదే పదే తెల్పు విషయమేమనగా, జల్సా సమయంలో నలువైపుల కనిపెట్టుకుంటూ తిరగ వలెయును. అదే విధముగా నడుస్తున్న సమయంలో కూర్చున్న సమయంలో కూడ పరిసరాలపై దృష్టి పెట్టవలెను. సెక్యూరిటి విషయంలో నిర్వాహకుల సూచనల మేరకు నడుచుకొనుటకు ప్రయత్నించగలరు. అన్నింటిని మించి జల్సా విజయవంతముగా కొనసాగుటకు, తాము పాల్గొన్న జల్సా లక్ష్యమును నెరవేరుటకు, దుష్టుల దుష్టత్వం నుండి ఎల్లప్పుడు సురక్షితముగా ఉండుటకు దుఆలు చేయవలెను.

ఎం.టి.ఏ ఇంటర్ నేష్నల్ వారు ఒక నూతన ఆప్‌ను ఆవిష్కరించుచున్నారు. ఇది స్మార్ట్ టీ.వి ఆప్. ఏ దేశములోనైన ఒకపై ఈ ఆప్‌ను డౌన్‌లోడ్ చేసుకొని ఎల్‌జి, పిలిప్స్, అమెజాన్ ఫైర్ టి.వి, సోని, మరియు ఆండ్రైడ్ టి.వి లలో ఈ ఆప్‌ను డౌన్ లోడ్ చేసుకొని డిష్ లేకుండానే నిరంతరముగా ఎంటిఏ 1, ఎంటిఏ 2, ఎంటిఏ 3, ఎంటిఏ ఆఫ్రిక చానల్స్‌ను చూడవచ్చును. గతంలోనే అమెరికాలో ఎంటిఏ కొరకు సామ్‌సాంగ్ టివి వారు సౌకర్యాన్ని కల్పించారు. అల్లాహ్ తాలా దయ వలన ఇకపై ఇతర దేశాలలో ఉండేవారు ఈ ఆప్ ద్వారా ఎంటిఏ కార్యక్రమాలను చూడవచ్చును. జుమా నమాజ్ తరువాత ఈ ఆప్‌ను ఆవిష్కరించడం జరుగుతుంది.

**సయ్యద్నా అమీరుల్ మొమినీన్ హజ్రత్ మిర్జా మస్రూర్ అహ్మద్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ క్రీ.శ. 02 ఆగష్టు 2019 ( 02 జహూర్ 1398 హి.ష) తేదీన మస్జిద్ బైతుల్ ఫుతూహ్ లండన్‌లో ప్రసంగించిన ఖుత్బా జుమా.**

أَشْهَدُ أَنْ لَّا إِلٰهَ إِلَّا اللهُ وَحْدَهُ لَا شَرِيْكَ لَهُ وَأَشْهَدُ أَنَّ مُحَمَّدًا عَبْدُهُ وَرَسُوْلُهُ

أَمَّا بَعْدُ فَأَعُوْذُ بِاللهِ مِنَ الشَّيْطٰنِ الرَّجِيْمِ ۔ بِسْمِ اللهِ الرَّحْمٰنِ الرَّحِيْمِ

اَلْحَمْدُ لِلّٰهِ رَبِّ الْعٰلَمِيْنَ ۔ اَلرَّحْمٰنِ الرَّحِيْمِ ۔ مٰلِكِ يَوْمِ الدِّيْنِ ۔

إِيَّاكَ نَعْبُدُ وَإِيَّاكَ نَسْتَعِيْنُ ۔ اِهْدِنَا الصِّرَاطَ الْمُسْتَقِيْمَ ۔

صِرَاطَ الَّذِيْنَ أَنْعَمْتَ عَلَيْهِمْ غَيْرِ الْمَغْضُوْبِ عَلَيْهِمْ وَلَا الضَّآلِّيْنَ ۔

అల్లాహ్ తాలా నేడు మనకు మరొక సారి జల్సా సాలాన యు.కేలో పాల్గొను భాగ్యమును కల్పించినాడు. గత నెలలో జర్మని యొక్క జల్సా సాలాన నిర్వహించడం జరిగింది. అదే విధముగా ప్రపంచ దేశాలలో పెద్ద దేశము, పాశ్చాత్య దేశములైన కెనడా మరియు అమెరికాలో కూడ గత నెలలోనే జల్సా సాలాన నిర్వహించడం జరిగింది. ప్రపంచ ఇతర దేశాలలో కూడ జల్సా సాలానలను నిర్వహించడం జరిగింది. మనం అన్ని చోట్ల హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం జమాఅత్‌కు సహాయ సహకారములు అందిస్తానని అల్లాహ్ తాలా చేసిన వాగ్దానములు ఎంతో గొప్పగా, వైభవోపేతముగా పూర్తికావడంను మనం చూశాము. ఇవన్నియు గాకుండానే యు.కే యొక్క జల్సా సాలానకు తనకంటూ ఒక ప్రత్యేకత ఏర్పడింది. అహ్మదీయేతరులు, ముస్లిమేతరులైన ప్రపంచీకులందరి చూపులు ఈ జల్సా సాలాన వైపు ఉండును. ఈ జల్సాను అన్ని విధాలుగా అంతర్జాతీయ స్థాయి జల్సాగా పరిగణించ బడుచుండిరి. కావున నేను జర్మని జల్సాలో తెల్పినట్లుగా ఇకపై యు.కే మరియు జర్మని జల్సాలు కేవలం ఆయా దేశీయ జల్సాలని భావించకుండా అంతర్జాతీయ జల్సాల స్థాయిని ఏర్పర్చుకున్నాయని గ్రహించాలి. అనేక దేశాల నుండి ప్రతి నిధులు జర్మని జల్సాలో పాల్గొన్నారు. బహుశా యు.కే జల్సా కంటే అధికముగా జర్మని జల్సాలో పాల్గొన్న సభ్యుల సంఖ్య అధికమై ఉండవచ్చును. అయినా కూడ యు,కే జల్సానే కేంద్రీయ జల్సా అని పిలుచుకోవడం జరుగుతుంది. ఈ జల్సాలో కూడ పాల్గొనుటకు అనేక దేశాల సభ్యులు ప్రయత్నిస్తుంటారు. ఎందుకనగా ఖిలాఫత్ కేంద్రం కూడ యు.కేలోనే ఉన్నది. అందుకోసమే వివిధ దేశాల నుండి జమాఅత్ సభ్యులు, జమాతేతర సభ్యులు ఈ జల్సాలో పాల్గొనుటకు వస్తుంటారు. ఈ కారణంగా ఇక్కడి జల్సాలో సేవలందించు సేవకులపై బాధ్యతలు కూడ పెరిపోతాయి. అన్నింటికి మించి హదీఖతుల్ మహ్దిలో ఒక తాత్కాలిక నగరమును ఏర్పాటు చేయవలసి వస్తుంది. ఈ విషయంలో కూడ ఒక ప్రత్యేక శ్రద్ధను కనబర్చవలసి ఉంటుంది. కావున ఇలాంటి సమయంలో నేను సేవకులకు వారి వారి బాధ్యతలను గూర్చి కొన్ని సూచనలు చేయవలసి ఉంటుంది కావున సందర్భమున నేను ఆయా బాధ్యతలను గూర్చి ఇప్పుడు ప్రస్తావించెదను.

అల్లాహ్ తాలా అనుగ్రహముతో ఖిలాఫత్ కేంద్రం ఇక్కడికి మార్చబడి, ఖలీఫా ఆధ్వర్యంలో జల్సాలు నిర్వహించబడు చున్నందున యు.కేలో నివాసముంటున్న యువతి, యువకులు, బాలబాలికలు, వయోవృద్ధులు అందరు గత 35 సంవత్సరాలుగా జల్సా నిర్వాహణ బాధ్యతలు చేపట్టుచున్నారు, వారి వారి ఢ్యూటీలను ఎంతో సంతోషముగా నెరవేర్చుతున్నారు. గతంలో కూడ అనగా ఖిలాఫత్ ఇక్కడి రాకముందు యు.కేలో కూడ జల్సాలు నిర్వహించబడేవి. కాని ఆ రోజులలో జల్సాలో పాల్గొను వారి సంఖ్య బహుశా నేటి ఒక వీధిలో ఏర్పాటు చేసుకునే మాసిక సమావేశంలో పాల్గొనువారి సంఖ్య కంటే తక్కువగా ఉండేది. అందుకోసమే నేను గత 35 సంవత్సరాలుగా అని ప్రస్తావించుచున్నాను. ఇవి ఖిలాఫత్ అహ్మదియ్య కేంద్రీయ జల్సాలుగా పరిగణించబడుచున్నవి.

మొత్తానికి అంతర్జాతీయ స్థాయి జల్సాలను ప్రారంభించిన తొలి జల్సాలలో హజ్రత్ ఖలీఫతుల్ మసీహుర్రాబెహ్ రహ్మహుల్లాహు తాలా చాలా అధికముగా సూచనలు సలహాలు ఇచ్చేవారు. ఇక్కడ ఏర్పాట్లు చేయడానికి ఖలీఫతుల్ మసీహుర్రాబెహ్ గారికి చాలా శ్రమించవలసి వచ్చేది. పాకిస్తాన్‌లో ఉన్నటువంటి కొంత మంది అధికారులతో కూడ

సహాయ సహకారములను తీసుకోవలసి వచ్చేది. వారు ఇక్కడి వారితో కలసి జల్సాల నిర్వాహణ బాధ్యతలను చేపట్టేవారు. లంగర్ ఖాన (సత్రమును)ను ఏర్పాటు చేసి దానిని నిర్వహించడం చాలా పెద్ద విషయం. పాకిస్తాన్‌లో మనకు అనుకూలముగా నిర్వహించినట్లుగా ఇక్కడ నిర్వహించబడుటకు అందుకు తగిన పరిసరాలు, సామాగ్రి, సౌకర్యాలు ఇక్కడ లభించేవి కావు. అందుకోసమే తొలి సంవత్సరాలలో ఇక్కడ నాలుగు నుండి ఐదువేల మంది సభ్యులకు ఏర్పాట్లు చేయడానికి కూడ రెండు నుండి రెండున్నర లక్షల మంది సభ్యులకు ఏర్పాట్లు చేయుటకు ఎదురయ్యే విధముగా చాలా కష్టాలు ఎదురయ్యేవి. ఖిలాఫత్ ఇక్కడికి ప్రస్థానం చేసిన తరువాత మొదటి సారిగా నేను 1988లో ఇక్కడి జల్సాలో పాల్గొన్నాను. ఆ రోజులలో 5 నుండి 6 వేల మందికి ఏర్పాటు చేయుటకు చాలా కష్టాలు ఎదురయ్యేవి. కాని నేడు రబ్వా నిర్వాహకులకు ఉన్నటు వంటి సామర్థ్యం ఇక్కడి వారికి కూడ ఏర్పడడం జరిగింది. గత వారం సేవకులతో జల్సా నిర్వాహణ విషయాలను గూర్చి పరిశీలించిన తరువాత వారినుద్దేశించి మాట్లాడిన తరువాత భోజనానికి కూర్చున్నప్పుడు రబ్వా నుండి వచ్చిన నాజిర్ ఉమూరే ఖారిజా మరియు నాయబ్ నాజిర్ జల్సా సాలాన ఇరువురు నాతో పాటు కూర్చున్నారు. భోజనం తరువాత వారు ఇరువురు రబ్వా నుండి వచ్చిన సేవకులలో ఒకరిని పిలిచి ఏవో విషయాలను గూర్చి చర్చించడను నేను చూశాను. ఏం జరిగింది?. అని నేను వారిని అడుగగా, మేము భుజించిన ఇక్కడి లంగర్ రొట్టెలు ఎంతో మేలుగా ఉన్నాయి. వాటి క్వాలిటి కూడ చాలా బాగుంది. రబ్వాలో మేము వండిస్తున్న రొట్టెలు ఇంత బాగాలేవు. కావున ఇక్కడి రొట్టెల మిషన్ వారితో ఏ విధముగా రొట్టెలు వండిస్తున్నారో తెలుసుకొమ్మని సూచిస్తున్నాను అని సమాధాన మిచ్చిరి. (రబ్వాలో కూడ మిషన్లు చెడిపోకుండా ఉండడానికి అప్పుడప్పుడు ఒకటి నుండి రెండు రోజుల వరకు మిషన్లు నడపడం జరుగుతుంది. తద్వారా అక్కడి వారు కూడ ఆయా పనులను గూర్చిన అనుభవం మరియు అలవాట్లను పదిలి పర్చుకోవచ్చును). ఇక్కడి మిషన్లు పిండిని నీటిని కొలమానం ప్రకారం సేకరిస్తుంటాయి. మొత్తానికి అల్లాహ్ తాలా అనుగ్రహము వలన ఇక్కడి వారు తమ తమ విధులలో ఎంతటి అనుభవాన్ని సాధించినారనగా రబ్వాలో ఉన్నటువంటి అధికారులకు కూడ ఇక్కడి రొట్టెలు నచ్చసాగాయి.

ఈ సంవత్సరము రొట్టెలు తయారు చేయు మిషన్‌లో పని చేయు ఇంజనీర్లు పిండి కలుపు మిషన్‌ను నూతన విధానాలతో సరిచేశారు. తద్వారా కలిపిన పిండిని గతంలో కన్న సులువుగా మిషన్ నుండి సేకరించ వచ్చును. రొట్టెల మిషన్ ఇంచార్జ్ మరియు వఖ్ఫేనౌ ఇంజనీర్లు రొట్టెల మిషన్లలో పనిచేయుచున్నారు. వారి టీం మొత్తం మిషన్‌ను ఆధునీక రించుటకు అన్ని విధాలుగా ప్రయత్నిస్తున్నారు. కలిపిన పిండి స్వయముగా రొట్టెల మిషన్ వరకు చేరుటకు తగిన పరిశోధనలు కూడ చేయుచున్నారు. ప్రస్తుతం కల్పిన పిండిని సేవకులు బకీట్ల ద్వారా రొట్టెలు తయారు చేయు మిషన్ వరకు చేర్చడం జరుగుతుంది. కావున ఆ పనిని ముగించుటకు ప్రయత్నిస్తున్నారు. అంతమాత్రమున తరువాత రోజులలో సేవకులను సేవచేయు అవకాశం నుండి దూరం చేయము. ఈ సేవకులను ఇతర సేవలకై ఉపయోగించుకోబడును. ఇన్షా అల్లాహ్ తాలా. బాల్యం నుండి వయస్సు పెరుగునంత వరకు మన సేవకులందరు ఎంతో ఆనందంతో తమ తమ విధులలో ఎంతో నేర్పును ప్రదర్శిస్తూ, వాటిలో అనుభవంను కూడ సాధిస్తుంటారు. ఇదే జమాఅత్ అహ్మదియ్య ప్రత్యేకత. ఈ విషయాలన్ని ప్రస్తావించుటలో గల నా ఉద్దేశమేమనగా గతంలో నాలుగు నుండి 5 వేల మందికి ఏర్పాట్లు చేయాలంటేనే ఒక పెద్ద కార్యముగా భావించేవారు. 90% వరకు రొట్టెలను బయటి నుండి కొనుగోలు చేసేవారు. ఒక చిన్న పాటి పాత రొట్టెల మిషన్ కొనుగోలు చేయగా అది కొద్ది కొద్ది సమయానికి పని చేయకుండ నిలిచిపోయేది. దానిని బాగుచేయుట కొరకు ప్రత్యేకించి ఒక ఇంజనీర్ల బృందం ఎప్పుడు ఆ మిషన్ వద్దే యుండేది. ఈ విషయంలో మన గత ఇంజనీర్లు చాలా వరకు శ్రమించేవారు. ఆ మిషన్ కేవలం కొన్ని వేల రొట్టెలను వండేది. అయినా కూడ ఆ రొట్టెలు గుండ్రముగా ఉండేవి కావు. అవి రొట్టెల వలె కాకుండా బ్రెడ్ ముక్కల వలే ఉండేవి. కాని నేడు అల్లాహ్ తాలా అనుగ్రహము వలన 35 నుండి 40 వేల సభ్యులకు ఈ రొట్టెల మిషన్‌ల ద్వారనే రొట్టెలు వండించడం జరుగుతుంది. లక్షల సంఖ్యలో రొట్టెలు చేయిస్తున్నారు. పైగా అవి రుచికరముగా, గతంలో కన్న మంచిగా కాల్చబడుచున్నాయి. ఈ మిషన్‌లో పని చేయుచున్న సేవకులందరికి అల్లాహ్ తాలా వారి వారి పనిలో వారికి మిక్కిలి నైపుణ్యాన్ని కల్గించుగాకా!. వారికి తెలివితేటలుకూడ ప్రసాదించుగాకా!, అందులో ఇంకా వృద్ది చేయుగాకా!. గతంలో కన్న ఎక్కువగా జల్సా అతిథులకు మర్యాదలు చేయుదురు గాకా!. (ఆమీన్).

అదే విధముగా లంగర్‌ఖానాలో వంటలు వండునట్టి టీం కూడ వారి వారి ఇంచార్జ్‌లతో కలసి చాలా శ్రమిస్తున్నారు. వంటలు కూడ గతంలో కన్న ఎక్కువ రుచిగా ఉన్నాయి. ఈ మూడు రోజులు కూడ ఈ వంటలు ఇంకా రుచికరముగా ఉండునట్లు చేయుగాకా!.

మరల లంగర్ ఖానలో దేగులు కడుగు శాఖవారు. ఇది కూడ చాలా కష్టముతో కూడుకున్న పని. ఈ శాఖ వారికి గతంలో జర్మని జమాఅత్ ఇంజనీర్లు తయారు చేసిన దేగులను కడుగునట్టి మిషన్‌ను అందించడం జరిగింది. జర్మనీ వారుఆ మిషన్ చాలా ఇష్టపడుతుంటారు. అక్కడ ఈ మిషన్‌కు చాలా డిమాండ్ గలదు. ఈ మిషన్ చాలా తొందరగా దేగులను కడిగి స్వయముగా బయటికి పంపిస్తుంది. ఇక్కడ కూడ మన ఆ మిషన్‌లను రెండు మూడు సంవత్సరాల వరకు ఉపయోగించారు. ఆ మిషన్‌తో పాటు చేతులతో కూడ కొన్ని దేగులను కడిగేవారు. ఈ మిషన్‌లను తప్పకుండా ఉపయోగించవలెనని నేను సూచించినందున వారు ఉపయోగించారు. కాని తక్కువ సమయంలోనే మేము తొందర తొందరగా ఈ దేగులను కడుతాము కావున మాకు చేతులతోనే కడుగుటకు అనుమతి ఇవ్వగలరని గత సంవత్సరము ఇక్కడి శాఖ వారు విన్నవించుకోవడం జరిగింది. మిషన్ వేచ్చించే సమయంలో 1/3 వంతు సమయంలోనే దేగులను కడుగుచున్నారు. అనగా మిషన్ ఒక దేగును కడుగగా వీరు మూడు దేగులను కడుగుచున్నారు. మిషన్ కంటే చాలా బాగా తోముతున్నారు, కడుగుతున్నారు. నేను నవ్వుతూ మీరు శాఖలో పనిచేయుటకు ఏవైన జిన్నులను పనికి పెట్టుకున్నారా?. వీరు దేగులను చాలా శుభ్రముగా కడుగుచున్నారు. ఇంత తక్కువ సమయంలో మిషన్‌ల కంటే అంత తొందరగా దేగులను కడుగుచున్నారంటే జర్మని వారు ఇప్పటికి నమ్మడం లేదు అని ఆ శాఖ ఇంచార్జ్‌తో ఇలా అన్నాను. మొత్తానికి ఈ శాఖలో సేవకులు చాలా శ్రమతో పని చేయుచున్నారు. సమయం కేటాయించడం, ఆ తరువాత శ్రమించడం చాలా గొప్ప విషయం. ఇది ఎంతో కష్టతరమైన పని. పాకిస్తాన్‌లో మరియు ఖాదియాన్‌లో ఈ దేగులను కూలీల ద్వారా కూలి ఇచ్చి తోమిస్తుంటారు, కడిగిస్తుంటారు. కాని ఇక్కడ మాత్రం ఈ పనిని సేవకులు స్వచ్ఛందముగా చేస్తుంటారు.

ఆ తరువాత వంటలు వండించూ శాఖ. ఈ సంవత్సరము ఈ శాఖలో కూడ చాల వరకు మార్పులు చేశారు. ఇక్కడ టెంటులను, ఏర్పాట్లను గతంలో కన్న ఎక్కువగా పెద్దవిగా చేశారు. తద్వారా తక్కువ సమయంలో ఎక్కువ మందికి భోజనం వడ్డించు సౌకర్యము కల్గును.

ఆ తరువాత శుభ్రత, స్వచ్ఛతకు చెందిన శాఖ. కార్లను పార్కింగ్ చేయు నట్టి శాఖ, ట్రాఫిక్‌ను నియంత్రించు శాఖ, జల్సా ప్రాంగణంలోని అనేక శాఖలు గలవు. సెక్యూరిటికి చెందిన శాఖ కూడ చాలా ముఖ్యమైనది. ఇలా అనేక శాఖలు గలవు. అవన్నియు వాటి వాటి విధుల రీత్య ప్రత్యేకతను కల్గి యున్నాయి. ఈ శాఖలలో పని చేయుటకు వేల సంఖ్యలో సేవకులు గలరు. వారికి సేవలందించు భాగ్యము కల్గుతుంది. అదే విధముగా సేవకురాల్లు కూడ గలరు, వారికికూడ అదృష్టం వరిస్తుంది. వీరందరికి మంచిగా సేవలు చేయు భాగ్యము అల్లాహ్ తాలా కల్పించుగాకా!. నేను సేవకులకు ఎల్లప్పుడు ఒక విషయాన్ని గుర్తుచేస్తుంటాను. మీరు ఎంతో ఉత్సాహంతో, ఆనందంతో హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం అతిథులకు సేవ చేయుటకు స్వయముగా మిమ్ములను మీరు అర్పించు కున్నారు. కావున మీరు ఆ భావజాలాన్ని జల్సా చివరిరోజుల వరకు కొనసాగించు కోవాలి. జల్సా తరువాత సామాగ్రి మొత్తాన్ని సర్దుటకు ఒక శాఖ గలదు. వారికి తక్కువ తక్కువలో ఒక వారం వరకు పని చేయవలసి వచ్చును.

మీరు చిరునవ్వు చిందుస్తూ, అతిథులతో గౌరవంగా, మర్యాదగా

వ్యవహరించినప్పుడే మీ భావాలు బహిర్గతమవును. కావున అతిథులకు సేవలందించుటకు జల్సాలో వివిధ శాఖలలో పనిచేయుచున్న సేవకులు, సేవకురాల్లు ఈ జల్సా ద్వారా రెట్టింపు పుణ్యమును, అనుగ్రహమును పొందుచున్నారనే విషయాన్ని గ్రహించాలి. ముందుగా మీరు ఈ జల్సాలో పాల్గొంటున్నందున పాల్గొన్న పుణ్యము మీకు లభించును. రెండవది హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం అతిథులకు సేవలందిస్తూ అల్లాహ్ అనుగ్రహాలను, శుభములను పొందుచున్నారు.

ఆతిథ్యం అల్లాహ్ తాలాకు కూడ ప్రీతికరమైనది. ఎంతటి ప్రీతిని కల్గించుననగా, ఈ విషయాన్ని హజ్రత్ ఇబ్రాహీం అలైహిముస్సలాం ఆధారముగా పవిత్ర ఖుర్ఆన్‌లో రెండు సార్లు పొందుపర్చడం జరిగింది.

ఒకవేళ అతిథులకు ఆతిథ్యం చేయడం సాధరణమైన విషయ మైనచో అతిథుల రాకను, వారికి చేయు అతిథి మర్యాదలను గూర్చి అల్లాహ్ తాలా పవిత్ర ఖుర్ఆన్‌లో ప్రస్తావించేవాడు కాదు. సలాం, దుఆ తరువాత వారు చేసిన మొదటి పని ఫ్రై చేసిన మాంసంను అతిథుల ముందు ప్రవేశపెట్టడం. అల్లాహ్ తాలా ఈ విధముగా తెలిపెను. ఫమా లబిస అన్ జాఅ బి ఇజ్‌లిన్ హనీజ్ (హూద్ 70) మంటలో కాల్చిన మేక మాంసంను త్వరగా వారు అతిథుల ముందు ప్రవేశ పెట్టారు. ఆ కాలంలో వారు చేయవలసిన ఆతిథ్యంను వారు చేసి చూపారు. తమ జంతువులను కోసి వాటి మాంసంను అతిథులకు వండించడం కూడ చాలా గొప్ప ఆతిథ్యంగా భావించబడేది. అక్కడ వారికి వెంటనే ఈ ఆతిథ్యం అందుబాటులోకి వచ్చేది. ఇదే ఆ కాలపు ఆతిథ్యం. ఆ కాలపు ఆతిథ్యపు అత్యున్నత ప్రామాణికమును వారు ప్రదర్శించారు. కావున నేటి కాలపు పరిస్థితులకు అనుగుణముగా మనము కూడ ఉన్నతమైన ప్రామాణికముతో ఆతిథ్య మందించవలెను. కావున ఇక్కడ కూడ అలాగే నడుచుకోవలెను. అంతేగాని తప్పకుండా మేక మాంసంతోనే ఆతిథ్యం చేయాలని మేకల కోసం అన్వేషించి ఇబ్బందులు పడకూడదు. తొందరగా ఏది సౌకర్యవంతముగా అందుతుందో దానిని అందించవలెను. ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఆదర్శం మన ముందు గలదు. ఒకవేళ ఖర్జూరాలు అందుబాటులో ఉన్నకూడ వాటిని అందించ వలెను. ఒకవేళ మాంసం గాని, మరేదైన వంటకాలు అందుబాటులో ఉన్నచో వాటితోనే ఆతిథ్యం చేయవలెను. ఒకవేళ మేక పాలు ఉన్నచో ఆ పాలనే ఆతిథ్యం కోసం ప్రవేశ పెట్టుము. తమ వద్ద ఏమి లేనిరోజున ఆం హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం అతిథులను అనుచరుల గృహాలకు పంపేవారు. వారికి ఆతిథ్య మర్యాదాలు చేసేవారు.

ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం అల్లాహ్‌ను మరియు ప్రళయ కాలంను విశ్వసించు వారికి బోధించిన మూడు విషయాలు ఒకరు మరొకరి హక్కులను నెరవేర్చు అంశాలకు సంబంధించినవి. సమాజాన్ని శాంతి యుతముగా మార్చునట్టి అంశాలు. మొదటి విషయమేమనగా మంచి మాటలు మాట్లాడవలెను లేదా నిశబ్ధముగా ఉండవలెను. అనవసరపు విషయాలు మాట్లాడకూడదు, అశాంతిని ఏర్పర్చకూడదు, కలహాలు సృష్టించకూడదు. ఒక విశ్వాసి చెడుమాటలు, అనవసరపు విషయాలు మాట్లాడడు. రెండవది తమ పొరుగు వారిని గౌరవించవలెను. పొరుగు వారి హక్కులు కూడ మనపై ఉండును. వారి యోగక్షేమాలు చూసుకోవాలి, వారి పట్ల మర్యాదగా వ్యవహరించాలి. ఇక్కడి జల్సాలో పాల్గొనువారు, అతిథులు, అతిథులకు సేవలందించు వారు అందరు ఒకరికి మరొకరు పొరుగు వారనబడుదురు. కావున అతిథులు కూడ సేవకులను గౌరవించ వలెను. మరియు సేవకులు కూడ అతిథులను గౌరవించవలెను. పరస్పరం ఒకరు మరొకరితో కలుసుకున్నప్పుడు మర్యాదగా వ్యవహరించవలెను. మూడవ విషయమేమనగా అతిథులను గౌరవించవలెను.

(సహి ముస్లిం కితాబుల్ ఈమాన్, ...హదీస్ 47)

ఇప్పుడు నేను ప్రస్తావించు విషయం ప్రత్యేకించి ఆతిథ్యమిచ్చు వారికి చెందినది. ఒక అందమైన, శాంతియుత సమాజ నిర్మాణానికి ఇవి పునాదులు. అల్లాహ్ తాలా ఆదేశాలలో ఇవి ఒక ఆదేశం, ఒక విశ్వాసికి గుర్తింపు. ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం వద్దకు అతిథులు ఎక్కువగా వచ్చినచో అనుచరులలో పంచిపెట్టేవారు. ఆ తరువాత అతిథులతో మీ సోదరులు మీకు అతిథి మర్యాదలు సరిగా చేశారా? లేదా అని ప్రశ్నించేవారు. అనుచరులు ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం వద్ద శిక్షణ పొందినందున, వారి సాన్నిహిత్యంలో ఉన్నందున అతిథులు కూడ హుజూర్ (స)కు మా సోదరులు మా ఆతిథ్య విషయంలో తమ కన్న గొప్పగా చూసుకున్నారు అని సమాధానమిచ్చేవారు. (మస్నద్ అహ్మద్ బిన్ హంబల్, సంపుటి 5, పుట 357, హదీస్ 15644)

ఇది ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం మరియు వారి అనుచరుల ఆతిథ్య విధానం. అతిథులు కూడ ధార్మిక అవగాహనను పెంచుకొని, ధార్మిక విద్యను నేర్చుకొనుటకు వచ్చేవారు. ఇక్కడికి వచ్చేవారు కూడ ఈ ఉద్దేశంతోనే వస్తుంటారు. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం పిలుపు మేరకు ప్రత్యేకించి ధార్మిక విద్యను నేర్చుకొనుటకు స్వచ్ఛతతో వస్తున్నారు అనే అభిప్రాయాన్నే మనం కూడ కల్గి ఉన్నాము. కావున మనం కూడ ఆయా అతిథులకు చక్కటి ఆతిథ్యమును అందివ్వాలి.

అల్లాహ్ తాలా తన అనుగ్రహముతో జమాఅత్ సౌకర్యాలను కూడ గతంలో కన్న ఎక్కువగా సమకూర్చాడు. జమాఅత్ వ్యవస్థ ఆధినంలోనే ఆతిథ్య నిర్వాహన కొనసాగుతుంది. కావున జమాఅత్ సభ్యుల గృహాలలో ఉన్న అతిథుల కొరకు కూడ భోజనం హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం లంగర్ ఖాన నుండి తీసుకెళ్ళుటకు అనుమతినవ్వడం జరిగింది. ఒకవేళ తీసుకవెళ్ళాను కున్నవారు నిశ్చింతముగా తీసుకొని వెళ్ళవచ్చు. కాని ఆ కాలంలో అనుచరుల కొరకు ఇలాంటి సౌకర్యము ఉండేది కాదు, ఒక కేంద్రీయ ఆతిథ్య వ్యవస్థ ఉండేది కాదు. ప్రారంభ కాలంలో అనుచరులలో ఎవరు కూడ ఆర్థిక పరంగా సౌకర్యవంతముగా ఉండేవారు కాదు. అందరు ఆర్థికబలహీనతలతో ఉండేవారు. కొందరు ఏకంగా పిల్లలను ఆకలితో పడుకోబెట్టి, భార్యభర్తలు కూడ ఆకలితో ఉండి, ఉన్నకొద్దిపాటిని కూడ అతిథికి వడ్డించేవారు. వారి ఆ వ్యవహారమును చూసి అల్లాహ్ తాలా కూడ ఆశ్చర్యపోయెను. వారి ఆ ఆతిథ్యం పట్ల ప్రీతిని వ్యక్తపర్చెను. ఆపై ఈ ఘటనను గూర్చి ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంకు కూడ అల్లాహ్ తాలా తెలియపర్చడం జరిగింది.

(సహి బుఖారి కితాబుల్ మనాకిబుల్ అన్సార్, హదీస్ 3798)

వారు తాగ్యాలు చేసి ఆతిథ్యం చేసినందున నేడు వారిని అనుసరించ వలెనని మనకు ఆజ్ఞాపించడం జరిగింది. నేడు కూడ అల్లాహ్ తాలా అనుగ్రహముతో హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం జమాఅత్ సభ్యులలో అనేకులు త్యాగ స్ఫూర్తితో ఆతిథ్యం చేస్తుంటారు. ఈ విధముగానే మనం చేయాలి. జమాఅత్ సౌకర్యాలను కల్పించుటకు సిద్ధముగా ఉన్నకూడ వారు స్వయముగా స్వంత ఖర్చులతో ఆతిథ్యం చేయువారు ఉన్నారు. కావున డ్యూటిలో ఉన్నటువంటి సేవకులు వారు ఏ శాఖకు అనుసందానమై సేవలు అందిస్తున్నప్పటికి వారందరు సంతోషముతో, నిండు మనస్సుతో నూటికి నూరు శాతం అతిథులకు సేవలందించుటకు ప్రయత్నించవలెను. నేను ముందుగా తెల్పినట్లు నేడు ఆకలితో ఉంటూ ఆతిథ్యం చేయమని మనలను ఎవరు కోరడం లేదు. నేడు సేవకులు చేయు త్యాగం కేవలం సమయానికి చెందిన త్యాగమే. కాని ఆ సమయంతో పాటు మనోభావాల త్యాగంను కూడ కోరడమైనది. కొన్ని సందర్భాలలో అతిథులు అనుచితముగా వ్యవహరిస్తుంటారు. అలాంటి సమయంలో మనోభావాలను అదుపులో పెట్టుకోవలసి ఉంటుంది. సహనం వహించవలసి ఉంటుంది, మౌనంగా ఉండవలసి ఉంటుంది. అతిథులు ఎంతో సద్భావనతో తమ ఆధ్యాత్మిక, ధార్మిక దాహంను తీర్చుకొనుటకు వచ్చినారని మనం ఒక మంచి అభిప్రాయాన్ని కల్గి యున్నందున సహనం వహించవలెను. బహుశా ఏదో తప్పుడు సమాచారం వలన వారు అనుచితముగా వ్యవహరించి ఉండవచ్చును. అందుకోసము మనవే క్షమించమని కోరుతూ వారి

**ఇమామ్ వాక్యములు**

**"ఇస్లాం నిజమైన విజ్ఞానమును ప్రసా దించును. తద్వారా మానవుని నేర జీవితము మృతి చెందును"**
**(మల్ఫూజాత్ సంపుటి 4 పుట 344)**

దుఆ ఆశించువారు: *Muhammad Nazeer Ahmad sb, Ameer Zila warangal, (Telangana)*

అవసరాలు తీర్చుటకు ప్రయత్నిస్తుంటాము. ఇలాంటి ఉన్నత లక్షణాలనే నేడు మనం అతిథుల ముందు ప్రదర్శించవలెను. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం నేటి కాలంలో మన నుండి ఈ ఉత్తమ లక్షణాలనే కోరుకోవడం జరుగుతుంది. అతిథులను సంతోష పెట్టడం, వారికి తగిన అతిథి మర్యాదలు చేయడం వంటి ఉదాహరణలు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం స్వీయ జీవితంలో ఎన్నో గలవు.

ఒకసారి సుదూర ప్రాంతాల నుండి వచ్చిన అతిథులు లంగర్ ఖాన సేవకులు సామాగ్రిని క్రిందికి దించుటకు నిరాకరించినందున మనస్సును చిన్నబుచ్చుకొని తిరిగి వెళ్ళిపోసాగిరి. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంకు ఈ విషయం తెలియగానే తెల్పువారు ఈ విధముగా తెల్పినారు. వారు (అ) చెప్పులు కూడ సరిగా వేసుకోకుండానే అనగా ఏదో ఆపద సంభవించినప్పుడు వేగంగా పరిగెత్తినట్లుగా వారి వెంట పరిగెత్తిరి. అతిథులు గుఱ్ఱపు బండిలో తిరుగు ప్రయాణమైన పోవుచుండిరి. మొత్తానికి తమ వైపు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం రావడంను గమనించిన అతిథులు గుఱ్ఱపు బండిని ఆపి క్రిందికి దిగి నిలబడి పోయారు. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం అతిథులతో పొరపాటు జరిగిందని , లంగర్ ఖానకు వెళదాం పదండి అని కోరుతూ వారి గుఱ్ఱపు బండిని వెనుకకు తిప్పిరి. అతిథులను బండిలోనే కూర్చొండి, నేను మీతో పాటు నడుస్తూ వస్తాను అని తెల్పిరి. మొత్తానికి అతిథులు కూడ తమ తొందర పాటుకు సిగ్గుపడుతూ హుజూర్ (అ)తో పాటు నడుస్తూ ఖాదియాన్ చేరుకొనిరి. అలా వారు లంగర్ ఖానకు చేరుకోగానే హజ్రత్మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం స్వయముగా అతిథుల సామాగ్రిని క్రిందికి దించుటకు చేయి అందించగా, అక్కడ ఉన్నటు వంటి యువకులు వారి చర్యల వలన సిగ్గుపడుతూ వెంటనే ముందు వచ్చి అతిథుల సామాగ్రిని క్రిందికి దించారు. ఆపై అతిథులకు తగిన ఏర్పాట్లు, భోజన సదుపాయాల పట్ల తగినంత సంతృప్తి చెందనంత వరకు అక్కడే ఉండిరి.

(సీరతుల్ మహ్దీ, సంపుటి 2, పుట 56-57, ఉల్లేఖనం 1069)

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఒక సందర్భములో సేవకులను ఉద్దేశించి ఇలా ప్రసంగించిరి. చూడండి అతిథులు అధిక సంఖ్యలో వస్తుంటారు. కొందరిని మీరు గుర్తిస్తారు, మరి కొందరిని మీరు గుర్తుపట్టక పోవచ్చును. కావున అందరిని మీరు గౌరవిస్తూ వారికి అన్ని విధులుగా ఆతిథ్యమిచ్చుటకు ప్రయత్నించ గలరు. అతిథులకు సౌకర్యాలు కల్పిస్తారనే సదుద్దేశమును నేను మీపట్ల కల్గియున్నాను. (మల్ఫూజాత్ సంపుటి 6, పుట 226) కావున నేడు కూడ మనం ఆ సదుద్దేశంను పూర్తి చేయువారము కావలెను.

ఇప్పుడు నేను అతిథులనుద్దేశించి కూడ కొన్ని విషయాలు ప్రస్తావించెదను. నేను ఒక విషయాన్ని ముందే తెల్పినాను, అదే మనగా ముందు ప్రతి ఒక్కరు ఎదుటివారి మనోభావాలు దెప్ప తినకుండా వ్యవహరించాలి. అతిథుల విషయంలో మరియు ఆతిథ్యమిచ్చు వారి విషయంలో. అతిథులను గౌరవించాలని ఇస్లాం ధర్మము మనకు నేర్పినట్లుగానే ఆతిథ్యమిచ్చు వారిపై అధిక భారం వేయకూడదని కూడ బోధించడం జరిగింది. ఒకరి ఇంట్లో చాలా రోజుల వరకు బస చేయడ మనగా సద్ఖా తీసుకోవడంతో సమానమని ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం తెల్పినారు. (సహి బుఖారి కితాబుల్ అదబ్, బాబ్ అక్రము జైఫ్.... హదీస్ 6135)

మొదటి నుండి చివరి వరకు ఒకే విధమైన ఆతిథ్యమిచ్చు సామర్థ్యం అందరికి ఉండదు. కావున అతిథులకు కూడ మీరు ఇంటివారికి సహకరించ గలరని ఆదేశించడం జరిగింది. ఒకవేళ చాలా రోజుల వరకు బస చేయవలసి వచ్చినచో ఇంటి సభ్యుల వలే వ్యవహరించమని ఆదేశించడ మైనది. ఇంటివారికి ఏదేని సహాయ సహకారములు అందించవలసి వచ్చినచో తప్పకుండా అందించవలెను. ఈ పశ్చిమ దేశాలలో ప్రత్యేకించి, సహజముగా అందరు సహకరిస్తుంటారు. ఇది ఒక అందమైన సమాజానికి పునాది వేస్తుంది. రెండవ వ్యక్తి వలన మనకు ఇబ్బంది అనే ఆలోచన రాగానే స్వచ్ఛతలో, ప్రేమలో తగ్గింపు వస్తుంది. వారిలో ప్రేమ తగ్గినప్పుడు పరిస్థితులు ప్రతికూలముగా ఉంటాయి. కావున అతిథులు వారిపై ఉన్నటు వంటి బాధ్యతలను వారు కూడ నెరవేర్చవలెను. అతిథుల హక్కు ఏమిటనగా ఆతిథ్యం పొందవలెను, యజమాని హక్కులేమనగా అతిథులు భారం కాకూడదు. అతిథుల ఆతిథ్యంను కొన్ని రోజుల వరకే ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం పరిమితం చేసిరి. నేను మన నిర్వాహకులకు తెలియ జేయునదేమనగా ఒకవేళ ఈ జల్సాకు వచ్చు వచ్చిన అతిథులు నెల రోజుల వరకు ఇక్కడే ఉన్నను వారికి ఆతిథ్యం ఇవ్వవలెను. అంతేగాని మూడు నాలుగు రోజులకే మనం ఆతిథ్యం ముగించాలని భావించకూడదు. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం తమ ముఖ్య కార్యములో లంగర్ ఖాన నిర్వాహణను కూడ ఒక భాగముగానే పేర్కొనడం జరిగింది. (హఖీఖతుల్ వహీ, రూహాని ఖజాయిన్ సంపుటి 22, పుట 221)

అందు కోసమే హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం లంగర్ ఖానకు వచ్చు అతిథుల పట్ల అది జల్సా సాలానలో కాకుండా ఇతర రోజులలో వచ్చే అతిథుల పట్ల మర్యాదగా వ్యవహరించవలెను.

అందమైన సమాజ నిర్మాణానికి కావలసిన మరో ప్రత్యేకత ఏమిటనగా జల్సాకు వచ్చిన అతిథులు పరస్పరం సలాం యొక్క అలవాటును వ్యాపింపజేయవలెను. ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం స్వర్గానికి అర్హుల చిహ్నమును గూర్చి తెల్పుచూ వారు పరస్పరం సలాం అలవాటును వ్యాపింప జేయుదురు అని తెల్పిరి. (సహి ముస్లిం కితాబుల్ ఈమాన్, ..... హదీస్ 54)

ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇట్లనిరి. నీకు తెలిసిన వారికి, నీకు తెలియని వారికి సలాంను తెల్పుము. (సహి బుఖారి, కితాబుల్ ఈమాన్, ......హదీస్ 28)

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం కూడ జల్సా నిర్వాహణ లక్ష్యయాలలో ఒక లక్ష్యము ప్రజలు ఒక చోట ఏకం కావడం అని తెల్పిరి. ఒక చోట ఏకం కావడంతో పరస్పరం పరిచయం ఏర్పడుతుంది, తద్వారా అనుబంధాలు కూడ ఏర్పడుతాయి. (ఆస్మాని ఫైసలా, రుహాని ఖజాయిన్ సంపుటి 4, పుట 352).

కావున సలాం అనుబంధమును, అప్యాయతను పెంచుటకు ఒక గొప్ప మార్గముగా పని చేయును. సోదరభావాలను, అనుబంధాలను పెంచుటకు ఒక గొప్ప మాధ్యమము. ఈ అలవాటు ద్వారా పరస్పరం ఎవరి మధ్యలోనైన ఏవేని ఈర్ష్య అసూయ మొ॥నవి ఉన్నచో అవి దూరమగును.

ఇక్కడికి వచ్చిన వారిలో అధికులు కేవలం అల్లాహ్ కొరకు వచ్చినవారే. ఈ ఆలోచనతోనే జల్సాలో పాల్గొనవలెను. వారు కేవలం దేవుని ప్రీతి పొందాలనే ఉద్దేశాన్ని మాత్రమే కల్గి యుండాలి. ధార్మిక, ఆధ్యాత్మిక, విజ్ఞాన దాహాన్ని తీర్చుకొనుటకు వచ్చువారై ఉండాలి. లేదా తీర్చుకొనుటకు ప్రయత్నించుటకై రావలెను. నేను ముందుగా తెల్పినట్లు ఈ లక్ష్యముతోనే రావలెను. కావున ఇలాంటి సమావేశాలలోనే పరస్పర పరిచయాలను చక్కదిద్దుకోవాలి. ఈర్ష్య, ద్వేషాలను దూరం చేసుకొనుటకు ప్రయత్నించవలెను. మరల హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం తెల్పినట్లుగా ఈ జల్సాలో పాల్గొనేవారు "ప్రాపంచిక అభిష్టమును

| హజ్రత్ అమీరుల్ మోమినీన్ ఉపదేశములు | "మీకు ఇహలోక పరలోక సాఫల్యము కలగాలని, ప్రజల హృదయాలను జయించాలని మీరు ఆశించుచున్నచో పవిత్రతను ఆచరించుము. తమను తాము చక్కదిద్దుకొని ఇతరులకు ఆదర్శముగా నిలువగలరు. అప్పుడు మీరు సఫలమగుదురు." (ఖుత్బా జుమా 1 జనవరి 216) |
|---|---|

దుఆ ఆశించువారు: *Darga sb, jamat Ahmadiyya Vizag (A.P)*

| ఇమామ్ వాక్యములు | **"ముస్లిములు పవిత్ర ఖుర్ఆన్‌ను సంపూర్ణముగా ఆచరించనంత వరకు వారెలాంటి అభివృద్ధి సాధించరు"** **(మల్ఫూజాత్ సంపుటి 4 పుట 379)** |
|---|---|

దుఆ ఆశించువారు: *Mahmood Ahmad Babu sb, Ameer Zila, Mahaboob Nagar, (Telangana)*

తగ్గించుకొని, తమ దైవమైన అల్లాహ్ మరియు అతని ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ప్రేమను హృదయంలో స్థిరపర్చుకోవలెను. ” (ఆస్మాని ఫైసలా, రూహాని ఖజాయిన్ సంపుటి 4, పుట 351).

కావున ప్రత్యేకించి ఈ ప్రేమను పొందుటకు జల్సాలో పాల్గొనవలెను. ఉపన్యాసాలను శ్రద్ధతో వినాలి, అర్థం చేసుకొనుటకు ప్రయత్నించాలి. జల్సా సమయాలలో మరియు అటు ఇటు నడుస్తున్న సమయాలలో కూడ దైవ స్మరణ చేసుకోవలెను. ప్రత్యేక భక్తి శ్రద్ధలతో సామూహికముగా నమాజ్‌ను సల్పుటకు ప్రయత్నించవలెను. నవాఫిల్ మరియు తహాజ్జుద్‌లను సల్పుటకు కూడ ప్రయత్నించగలరు. ప్రత్యేకించి ఇక్కడ బస చేయువారు ఈ పరిసరాలను పరిశుభ్రముగా పవిత్రముగా ఉంచుటకు ప్రయత్నించగలరు. తమ తమ స్థితిగతులలో మార్పును కల్పించు కొనుటకు ప్రయత్నించగలరు. ఉదయం వచ్చి సాయంత్రం తిరిగి పోయేవారు కూడ ఈ విషయాలను తూచ తప్పక పాటిస్తూ జల్సా లక్ష్యమును పూర్తి చేయువారు కావలెను. ఆ లక్ష్యము ఏమనగా అల్లాహ్ తాలా సామిప్యమును పొందుటకు ప్రయత్నించవలెను. అతని ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ప్రేమను మదిలో పెంచుకోవలెను. ఇది చాలా పెద్ద బాధ్యత. ఈ బాధ్యతను హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం మనకు అప్పగించెను. అల్లాహ్ తాలా అతని ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ప్రేమ మన హృదయాలలో ఆధిక్యమై ఉండవలెను. కావున జల్సాలో పాల్గొను వారు ఈ లక్ష్యమును తమ ముందు ఉంచుకొని అందుకు అనుగుణముగా ప్రయత్నించినచో అప్పుడే జల్సాలో పాల్గొను లక్ష్యము నెరవేరినట్లుగా భావించవచ్చును. అలాంటప్పుడు బస చేయు ప్రాంతములు, భోజనాలు వంటివి ద్వితియ ప్రాముఖ్యతను కల్గినవై యుండును. ముఖ్యోద్దేశమేమనగా, తమ ఆధ్యాత్మిక స్థితిని మెరుగు పర్చుకున్న వారమగుదుము. దానిని పెంపొందించుకున్న వారగుదురు. ఒకవేళ ఈ స్థితిని పొందినచో మనం జల్సాలో పాల్గొన్న లక్ష్యమును సాధించిన వారమగుదుము.

అదే విధముగా అతిథులు గుర్తుంచుకోవలసిన మరొక విషయమేమనగా, ఇంత పెద్ద స్థాయిలో తాత్కాలికముగా జల్సా ఏర్పాట్లను చేయుచున్నందున ఎక్కడో కొన్ని లోపాలు కనిపిస్తుంటాయి. కావున ఎక్కడైన ఇలాంటి లోపాలు కనిపించినచో వాటిని చూసి చూడనట్లుగా వదిలి వేయగలరు. ఎవరైన కఠినముగా వ్యవహరించినను మీరు సహనమును పాటించగలరని నేను ముందుగానే సేవకులకు తెల్పినాను. కాని అతిథులు మరియు జల్సాలో పాల్గొనువారు కూడ లోపాలను చూసి చూడనట్లుగా వదిలి వేయాలి. ఒకవేళ ఎక్కడైన ఏదైన లోపము కనిపించినచో సంబంధిత సేవకులకు సహకరించగలరు. కొందరు అతిథులు అత్యవసర సమయాలలో సేవకులకు సహకరిస్తుంటారు. ఉదా॥ స్నానపు గదుల పరిశుభ్రత, అధిక సంఖ్యలో అతిథులు వచ్చినప్పుడు అక్కడున్న సేవకులతో పరిశుభ్రత కాని సమయాలలో అతిథులు కూడ వారికి సహకరించుటకు ప్రయత్నిస్తుంటారు. ఈ ఆలోచనలే ప్రతి అహ్మదీయుడిలో కలుగవలెను. ఈ అలవాటే ఒక చక్కటి సమజానికి నాంది పలుకుతుంది. అతిథులు కేవలం సేవకులను పరిక్షించడంలో, వారి సహనాన్ని పరిశీలించుటలో సమయాన్ని వృదా చేయకూడదు. ఒకవేళ చేయగలిగినచో సాధ్యమైన శాఖలో సహాయం అందించుటక ప్రయత్నించగలరు.


అదే విధముగా పార్కింగ్ సమయంలో కూడ ఒక్కసారి సమూహముగా రావడంతో ట్రాఫిక్ సమస్య తలెత్తుతుంది. అలాంటి సమయాలలో కారులలో వచ్చువారు సహనంను పాటిస్తూ, నిర్వాహకులు సూచించిన సూచనల మేరకు సహకరించగలరు. కొన్ని సందర్భాలలో మహిళల నుండి పురుషుల నుండి ఫిర్యాదులు అందుతుంటాయి. జల్సాలో పాల్గొను స్త్రీ పురుషులు సహకరించడం లేదు అనేది ఆ ఫిర్యాదుల సారాంశం. అదే విధముగా ప్రవేశ ద్వారాల వద్ద స్కానింగ్ చేయడం వలన అక్కడ వరుసలలో నిలబడ వలసి ఉంటుంది. అక్కడ కూడ సహనం , ఓర్పును ప్రదర్శించవలసి ఉంటుంది. కొన్ని సందర్భాలలో ఒకరిద్దరు వలన సమస్యలు కూడ తలెత్తుతాయి. కావున అక్కడ కూడ ప్రతి ఒక్కరు సహనంను పాటించవలెను. ఒకవేళ కొద్దిపాటి ఆలస్యమైనను ఏం పర్వాలేదు. వరుస క్రమములో రావడం వలన చాలా ప్రయోజనాలు కల్గుతాయి.

మరలజల్సా ప్రాంగణంలో కూర్చోనువారికి నేను పదే పదే తెల్పు విషయమేమనగా, జల్సా సమయంలో నలువైపుల కనిపెట్టుకుంటూ తిరగ వలెయును. అదే విధముగా నడుస్తున్న సమయంలో కూర్చున్న సమయంలో కూడ పరిసరాలపై దృష్టి పెట్టవలెను. సెక్యూరిటి విషయంలో నిర్వాహకుల సూచనల మేరకు నడుచుకొనుటకు ప్రయత్నించగలరు. అన్నింటిని మించి జల్సా విజయవంతముగా కొనసాగుటకు, తాము పాల్గొన్న జల్సా లక్ష్యమును నెరవేరుటకు, దుష్టుల దుష్టత్వం నుండి ఎల్లప్పుడు సురక్షితముగా ఉండుటకు దుఆలు చేయవలెను. జమాఅత్ అభివృద్ది చెందుచున్నందున అసూయ పరులు అసూయ చెందుతున్నారు. అందుకోసము దుఆల వైపు ప్రత్యేక శ్రద్ధ చూపవలెను. ఈ రోజులలో పాకిస్తాన్‌లో ఉన్నటు వంటి అహ్మదీయుల కొరకు ప్రత్యేకించి దుఆ చేయగలరు. అక్కడ మరల వ్యతిరేకత చెలరేగుచున్నట్లు కనబడుతుంది. అల్లాహ్ తాలా వారికి కూడ ప్రశాంతమైన జీవితాన్ని అందించుగాకా! అల్లాహ్ తాలా వారిని అన్ని సమస్యల నుండి కాపాడును గాకా!, శత్రువుల గత ఎత్తుగడలను, క్రొత్త క్రొత్త పన్నాగాలను చెదరగొట్టును గాకా!

ఇవియే గాకుండా జల్సాలో పాల్గొనువారికి తెలియజేయు మరొక విషయమేమనగా, ఈ సంవత్సరము కూడ మన జమాఅత్‌కు చెందిన వివిధ శాఖల వారు ప్రదర్శన శాలలను ఏర్పాటు చేశారు. అందులో ఆర్క్యాలోజి, రివ్యూవ్యూ ఆఫ్ రిలిజియన్, మఖ్జనే తసావీర్‌లతో పాటు ఇతర శాలలను కూడ ఏర్పాటు చేయడమైనది. వీటిలో చాలా వరకు విజ్ఞానంతో అవగాహన కూడ పెరుగుతుంది. ఖాళి సమయాలలో వాటిని కూడ వీక్షించుటకు ప్రయత్నించగలరు.

అదే విదముగా ఎం.టి.ఏ శాఖ వారు కూడ ఒక ప్రకటన చేయుచున్నారు. ఎం.టి.ఏ ఇంటర్ నేష్నల్ వారు ఒక నూతన ఆప్‌ను ఆవిష్కరించుచున్నారు. ఇది స్మార్ట్ టీ.వి ఆప్. ఏ దేశములోనైన ఒకపై ఈ ఆప్‌ను డౌన్‌లోడ్ చేసుకొని ఎల్‌జి, పిలిప్స్, అమెజాన్ ఫైర్ టి.వి, సోని, మరియు ఆండ్రైడ్ టి.వి లలో ఈ ఆప్‌ను డౌన్ లోడ్ చేసుకొని డిష్ లేకుండానే నిరంతరముగా ఎంటిఏ 1, ఎంటిఏ 2, ఎంటిఏ 3, ఎంటిఏ ఆఫ్రిక చానల్స్‌ను చూడవచ్చును. గతంలోనే అమెరికాలో ఎంటిఏ కొరకు సామ్‌సాంగ్ టివి వారు సౌకర్యాన్ని కల్పించారు. అల్లాహ్ తాలా దయ వలన ఇకపై ఇతర దేశాలలో ఉండేవారు ఈ ఆప్ ద్వారా ఎంటిఏ కార్యక్రమాలను చూడవచ్చును. జుమా నమాజ్ తరువాత ఈ ఆప్‌ను ఆవిష్కరించడం జరుగుతుంది.

అల్లాహ్ తాలా ఈ జల్సాను అన్ని విధాలుగా విజయవంతం చేయును గాకా! మీ అందరికి ఈ జల్సా నుండి పూర్తి స్థాయిలో ప్రయోజనంను చేకూర్చును గాకా! (ఆమీన్).






ఖద్ అఫ్లహల్ ముమినూన్. అల్లజీన హుమ్ ఫీ సలాతిహిమ్ ఖాషివూన్.

(అల్‌ముమినూన్:2,3)

అనువాదము; నిశ్చయముగా విశ్వాసులు విజయులైరి. ఎవరు తమ ప్రార్థన (నమాజ్)లో వినయ విధేయతలు కల్గియుండిరో, ఈ సూక్తులలోని మొదటి సూక్తి ఖద్ అఫ్లహల్ ముమినూన్ అల్లాహ్ విశ్వాసులకు సఫలమగు నిశ్చయ శుభవార్త అందించెను. కాని ఎటువంటి విశ్వాసులు. వీరి అనేక నిబంధనలు తదుపరి సూక్తులలో ప్రస్తావించబడినవి. ఈ నిబంధనలతో జీవితమును గడిపేవారే సఫలమగుదురు. ఒక విశ్వాసికి వుండవలసిన నిబంధనలు, లక్షణములలో మొదటి విశిష్టత లేదా స్థితి ఏమనగా ఫీ సలాతిహిమ్ ఖాషివూన్ తమ సమాజులలో దైవభీతి కలిగి వుందురు.

సాధారణముగా "ఖాషి" అనగా సమాజులలో దైవభీతి గలవారని అర్ధము చెప్పబడును. కాని దీనికి మరి కొన్ని అర్ధములు కూడ గలవు. ఆ అర్ధములన్ని పూర్తి కానంత వరకు ఒక నిజమైన విశ్వాసి ప్రమాణము ఏర్పడదు. నిఘంటువుల ప్రకారము ఈ అర్ధములు గలవు. అతి వినమ్రత కలిగి వుండుట, ఖాషి అనగా తనను తాను ఎంతో హీనముగా భావించుట, తన మనసును అంతము చేయుట, విధేయత వహించుట, తనను తాను హీనునిగా భావించుటకు ప్రయత్నించు, చూపులు క్రింద వుంచుట, సంభాషణను తగ్గించుట, తక్కువ, నెమ్మదిగా చేయుట.

ఈ ఒక్క పదములో ఒక నిజమైన విశ్వాసి నమాజ్ ఆరాధనను ఎంత చక్కగా వర్ణించబడెనో చూడగలరు. ఏ మానవుడు అల్లాహ్ సన్నిధిలో తన ఆరాధనలతో ఈ ప్రమాణమును పొందుటకు మోకరిల్లునో తన విధేయతను తార స్థాయికి చేర్చునో, అల్లాహ్ ప్రీతి పొందుటకు తన మనసును అంతము చేసుకొనునో, ప్రస్తావించబడిన ఇతర విశిష్టతలను అలవర్చుకొనునో అతడు అల్లాహ్ సామీప్యమును పొందడంతో పాటు అల్లాహ్ హక్కును చెల్లించుచు, మానవుల హక్కును కూడ అల్లాహ్ ఆదేశానుసారము చెల్లించాలని దృష్టి సారించును. తద్వారా అతని ఈ నమాజులు ప్రాపంచిక సమస్యలను కూడ పరిష్కరించును. అనంతరం అతడు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఈ క్రింది పద్యములో తెల్పినట్లుగా.

బద్ తర్ బనో హర్ ఏక్ సే అప్నే ఖయాల్ మే
షాయిద్ ఇతీసే దాఖిల్ హెూ దారుల్ విసాల్ మే
(అనగా తన దృష్టిలో అందరి కంటే హీనులుగా భావించుము.
బహుశా ఇటులనే దైవసన్నిధిలో ప్రవేశించవచ్చును.)

దీనికి ప్రతిరూపమగుటకు ప్రయత్నించును, దీనికి ప్రతిరూపమగుటకు ప్రయత్నించుచు తన గర్వము, అహంకార సంకెళ్ల నుండి స్వాతంత్ర్యమునకు కృషి చేయుచు తన ప్రాపంచిక సమస్యలను కూడ పరిష్కరించుకొనును లేదా పరిష్కరించుకొనుటకు ప్రయత్నించును. సిగ్గుతో తన చూపులను నేలపై వాల్చుకొనుచు నమాజ్ స్థితిలోనే కాదు తమ దైనందిన జీవితములో కూడ దీనిని ఆచరించుచు అనన్య దుష్టత్వముల నుండి దూరముండుటకు ప్రయత్నించును. తన సంభాషణను అదుపులో వుంచుకొనువాడు ఆరాధన గురించి దీని భావము పొందువాడు దైనందిన కార్యములలో కూడ అరవడం, జగడముల నుండి దూరముండును లేదా దూరముండుటకు కృషి చేయును. ఈ విధముగా దైనందిన కార్యములతో ముడిపడివున్న దుష్టత్వములను ఒక విశ్వాసి తన నమాజులు ఆరాధనల వలన అంతము చేయును.

ఇట్టి నమాజులు, ఇట్టి ప్రభావమును తనపై ఏర్పాటు చేసుకొనువారు సఫలమైరి. అని అల్లాహ్ తెల్పెను ఒక అనువాదము సఫలమగువారని చేయబడెను. సూక్తి అనువాదములో సఫలమగువారని నేను అనువాదము చేసితిని. కాని ఆ పదంలో ఏ విధముగా సఫలము పొందిరో అను కోణములో ఎంతో విశాలత గలదు. సౌలభ్యములు కలుగుట అను అర్ధము నిఘంటువులో గలదు. ఈ పదమునకు సౌకర్యము కలుగుట, అదృష్టము లభించుట, కోరిక పూర్తి అగుట, రక్షణ లభించుట, మంచితనము, ఆనందము శాశ్వతముగా యుండుట, జీవిత వరములు లభించుట అను అర్ధములు గలవు.

అల్లాహ్ ప్రీతి కొరకు సత్కార్యములు చేయువారు ఏ ఏ విధముగా లబ్ది పొందుచున్నారు. అల్లాహ్ ఏ ఏ విధముగా వారిని కరుణించు చున్నాడు. ఇదంతయు మానవుని ఆలోచనకు అందని విషయము. ఒక విశ్వాసి ఈ వరములను పొందుటకు ప్రధమ, మరియు ప్రాముఖ్యమైన అడుగు తన నమాజులలో అత్యంత దైవభీతి పుట్టించుట అని అల్లాహ్ నిర్ణయించెను. ఈ విషయములను పొందుటకు ఆరాధించవలెను. నిరాడంబరత పలు ప్రాపంచికులు కూడ కొన్ని సార్లు చూపుదురు. కేవలము దుఃఖము చూపవలసి వచ్చినచో పలు ప్రాపంచికులు తమ ఇహలోక ప్రయోజనములు ప్రభావితమగు చోట్ల చిన్న చిన్న విషయములలో మానవుడు ఆశ్చర్య పడే విధముగా దుఃఖమును ప్రదర్శింతురు. వారు హీనాతి హీనులగుటకు కూడ సిద్ధమగుదురు. తాత్కాలికముగా భావాలను కూడ కొందరు ప్రకటింతురు. కొన్ని పరిస్థితులను చూచి లేదా కొందరి స్థితిగతులను చూచి దయ కూడ కలుగును. విశాదకర స్థితిని చూచి వారు ఎంతో ప్రభావితులగుదురు. కాని ఇదంతయు తమ స్వార్ధ ప్రయోజనాల కొరకు, ప్రపంచమునకు చూపుటకు లేదా తాత్కాలిక, తక్షణ భావములై యుండును. ఇదంతా అల్లాహ్ ప్రీతి కొరకు యుండదు. అల్లాహ్ ప్రీతిని పొందువాడు ఈ విషయములన్నిటి నుండి దూరముండును.

ప్రాపంచికుల భావా స్థితి గురించి లేదా బాహ్య, తాత్కాలిక, తక్షణ దుఃఖమును వ్యక్తపరచు వారి గురించి హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఒక చోట ఇట్లనిరి.

"ఒక దుఃఖకర పద్యమును విని, బాధాకర సంఘటనను చూచి, దుఃఖపూరిత కథ విని ఎంతో తొందరగా రోధించే అనేక మంది సన్యాసులను నేను స్వయముగా చూచినాను. ఇదే విధముగా మరికొందరిని కూడ చూచినాను. ఎట్లనగా కొన్ని మబ్బులు ఎంత వేగముగా వర్షించుననగా తన పెద్ద పెద్ద చినుకులతో రాత్రి ఆరు బయట నిద్రించే వారికి తమ దుప్పట్లను తడవకుండా లోపలికి తీసుకెళ్ళే అవకాశము కూడ ఇవ్వవు. (అనగా వర్షము ఏ విధముగా ఒక్క సారిగా వర్షించునో అదే విధముగా ఒక్క సారిగా కన్నీళ్ళు ప్రవహించును. మరల ఇట్లనిరి) కాని ఇటువంటి అధిక వ్యక్తులను నేను నా స్వీయ అనుభవములో ఎంతో మోసగాళ్లుగా, ప్రాపంచికుల కంటే ముందున్నట్లు నేను సాక్ష్యమిత్తును. వీరి దుఃఖము, భీతి, రోధనను చూచినచో ఏదేని సమావేశములో ఇలా బాధ, దుఃఖమును వ్యక్తపరచుటకు అసహ్యము కలుగును." (బరహీనే అహ్మదీయ్యా భాగం 5, రుహాని ఖజాయిన్ సంపుటి 21, పుట194)

కొన్ని దృశ్యములను చూచి కన్నీరు ప్రవహించుటలో సమయము పట్టనివారు కూడ కొందరుందురు. రాని ఇదొక తాత్కాలిక భావము మాత్రమే, కాని స్వలాభములున్నప్పుడు ఆ వ్యక్తిలో ఏనాడు ఈ స్థితి ఏర్పడదు.

ప్రొ॥ ముహమ్మద్ సలీమ్
9949356387
9949146660
Love for All Hatred for None

మస్రూర్ హెూటల్
టీ, టిఫిన్, మీల్స్, చికెన్ బిర్యాని, ఫాస్టు ఫుడ్ లభించును.
నాయుడు పెట్రోల్ పంపు, ఖమ్మం రోడ్, వరంగల్, తెలంగాణ
అన్ని కంపెనీల సెల్ రిచార్జ్‌లు చేయబడును.

SEELIN
TYRE SAFETY SYSTEM
R. Subba Rao
Telengana Distributor
Mob : 9949412352
9492707352
Prevent Punctures For Tyres with Tubes and Tubeless
RS TRADERS
Office : Flat No G-5, Manikanta Paradise
Dwarakanagar, Boduppi, Rangareddy, Telangana - 500 092
E-mail: seelinhyd@gmail.com website: www.seelin.in

ఒక వేళ ఏదైన సమయంలో స్వార్థముండని స్థితి చూపినచో ఆచోట ఈ భావోద్వేకములు కన్పించవు. కాని స్వార్థములున్నప్పుడు దౌర్జ్యనమునకు కూడ పాల్పుడుదురు. వారికి ఏమాత్రం దయ కల్గుదు. అల్లాహ్‌కు అనిష్టమైన మరికొన్ని దుష్టత్వములుండును. లేదా నమాజులు, ఆరాధనలు కేవలము ప్రదర్శించుటకై ఆచరించుదురు.

కావున ఎప్పుడైతే ఈ స్థితి నెలకొనునో అప్పుడే ఖద్ అఫ్‌లహల్ ముమినూన్ పరిధి లోకి ఏ విధముగా ప్రజలు వచ్చెదరో హ(జ్రత్ ఖలీఫతుల్ మసీహ్‌స్సాని (ర.అ) గారు ఇలా వివరించిరి. హ(జ్రత్ ఖలీఫతుల్ మసీహ్ అవ్వల్ (ర.అ) ఒక వ్యక్తి సంఘటణను వినిపించేవారు ( ప్రజలు అతనిని పొగడం కొరకు) అతను చాలా సంవత్సరములు క్రమం తప్పకుండ మస్జిద్‌లో నమాజ్ సల్పేవాడు, కాని అల్లాహ్ తాలా వారి గత పుణ్యం వలన వారి హృదయాలలో అతని గూర్చి ఈ విషయమును తెల్పెను, దానితో అందరు అతనిని స్వార్దపరుడు అని పిలుచేవారు, (ప్రజలు పొగడ వలెననే కోరిక అతనిలో ఉన్నప్పటికి ప్రజలు మాత్రం అతనిని స్వార్ద పరుడనే పిలిచేవారు) చివరికి ఒక రోజు ఆ వ్యక్తికి ఆలోచన కల్గెను, ఇన్ని సంవత్సరముల శ్రమ అంతయు వృధా అయినది, ఏ ఒక్కరు కూడ నన్ను పొగడడం లేదు, ఒక వేళ అల్లాహ్ అనుగ్రహం కొరకు నేను ప్రార్థనలు సల్పినచో కనీసం అల్లాహ్ నన్ను అనుగ్రహించేవాడు, ఈ ఆలోచన అతనిలో కల్గడంతోనే అతను వెంటనే అడవిలోనికి వెళ్ళి కన్నీరు మున్నీరై భక్తితో ప్రార్థనలు సల్పడం ప్రారంభించెను. అంతేగాక ఇకపై కూడ కేవలం అల్లాహ్ అనుగ్రహం కొరకే ప్రార్ధనలు సల్పెదనని, అతను చేసిన అపరాదములన్నింటికి క్షమాపణలు యాచించుదునని వాగ్దానం చేసుకొనెను, ఈ మార్పుకు ప్రతిఫలంగా అల్లాహ్ కూడ జనుల హృదయాలలో అతనిని గూర్చిన అలోచనలలో మార్పులు కల్పించెను, తదుపరి రోజు అతను గ్రామంలోనికి ప్రవేశించడంతో ప్రజల హృదయాలలో ఈ వ్యక్తి చాలా ఉన్నతుడైనప్పటికి మనమెందుకు అతనిని కించపరుస్తూన్నాము అనే భావన రావడంతో గ్రామ ప్రజలందరు చిన్న, పెద్ద ప్రతి ఒక్కరు అతనిని గౌరవించ సాగిరి. ప్రజలలో కల్గిన ఈ మార్పుతో ఆశ్చర్యచకితుడైన ఆ వ్యక్తి ఓ అల్లాహ్ ! నేను నీ అనుగ్రహం కోసం కేవలం ఒక రోజు మాత్రమే నమాజ్‌లు సల్పినందులకు ప్రతి ఫలంగా జనులందరు నన్ను గౌరవించసాగిరి అని అల్లాహ్‌కు కృతజ్ఞతలు తెల్పెను. (ఖుత్బాతే మహ్‌మూద్, సంపుటి : 17, పుట : 705)

ఒక్కసారి ఆలోచించండి తనలో కల్గిన మార్పు వలన అతను తన ప్రార్థనలన్నింటిని అల్లాహ్ కొరకు, అల్లాహ్ అనుగ్రహము కొరకు మరియు నియమ నిష్టలతో సల్పినందున అల్లాహ్ కూడ అతనిని అనుగ్రహించెను, ఫలితంగా ఇప్పుడు అతనిలో ప్రజలు పొగడవలెనన్న, గౌరవించవలెనన్న కోరిక లేకున్నను అతని పూర్వపు కోరిక ప్రకారం ప్రజలు అతనిని పొగడసాగిరి, గౌరవించసాగిరి, గతంలో కోరిక ఉన్నప్పటికి ఏమాత్రం ప్రయోజనం కలుగలేదు, అతనిలో కల్గిన మార్పు వలన అతని కోరిక నెరవేరడం జరిగినది,

ఈ సంఘటన ద్వారా మనకు తెలిసిన మరో విషయం ఏమిటనగా అల్లాహ్ తాలా గతంలో చేసినటువంటి మంచి పనులను కూడ స్వీకరిస్తూ వారి మార్గదర్శనం కొరకు దారిని చూపుతాడు, ఇందులో తెల్పినట్లుగా గత సత్ ప్రవర్తనను అల్లాహ్ ఇష్టపడడం అనగా అతని సత్‌ప్రవర్తన కారణంగా ప్రజల మాటల ద్వారా అతనికి వాస్తవం తెలిసినది, మరియు ప్రజలు అతనిని స్వార్దపరుడు అనడం కూడ అతని సంస్కరణకు దొహదపడింది, ఇది కేవలం అకస్మాత్తుగా సంభవించిన సంఘటన కాదు. నేను తెల్పినట్లుగా అల్లాహ్ తాలాకు గతంలో చేసిన మంచి పనులు నచ్చడం వలన అతని ప్రార్దనలు అల్లాహ్ అనుగ్రహం పొందునట్లుగా అల్లాహ్ తాలా మార్గంను నిర్దేశించడం జరిగినది. ఎందుకనగా అల్లాహ్ స్వయంగా అతనిలో మార్పు కోరుకున్నాడు, అందువలనే ప్రజలు అలా పిలవడం మూలంగా అతనిలో మార్పు కల్గినది. ప్రజలు అతనిని పొగడవలెననే కొరిక వలన అతడు తప్పుడు మార్గమును ఎన్నుకోరాదని, అతనిలో స్వార్ద బుద్ధి కల్గకూడదని, వాటివలన అతను మరికొన్ని పాపములలో మునిగి పోకూడదని అల్లాహ్ కోరుకున్నందుకే ఇతరుల మనస్సులో అతడు మంచివాడు కాదు అనే అభిప్రాయంను కల్గించడం జరిగినది, అల్లాహ్ అతని గత సత్కార్యముల వలన అతనిలో మార్పును ఆశించినందులకే అతనికి మార్గం చూపెను, అందులకే అతడు విజయం సాదించువారిలో చేరెను.

అందుకే గతంలో చేసిన మంచి పనులు తదుపరి జరిగిన తప్పులు, పాపముల నుండి రక్షణ కల్పించుటకు కారణమవుతాయి, అంతేగాక మానవుడు విజయం సాధించిన వారిలో చేరుతాడు. ఇది అల్లాహ్ ధయానుగ్రహములపై ఆధారపడి యుంటుంది, అల్లాహ్ తాలా ఎవరినైన మార్చదల్చినచో ఈ విధముగా కూడ మార్పును కల్పిస్తాడు.

అతని విశ్వాసులందరికి ఖచ్చితమైన నమ్మకాన్ని కల్పించును. అల్లాహ్ అనుగ్రహముతో లబ్ది పొందుటకు ప్రయత్నించేవారికి ఇచట అల్లాహ్ ఖచ్చితమైన సఫల వాగ్దానము చేసెను, ఇందుకు ప్రథమ నిబంధన నమాజ్‌లు, దుఆలతో దైవభీతి పొందుట , కేవలం అల్లాహ్ అనుగ్రహం కొరకే ప్రార్థనలు సల్పుట.

హ(జ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఈ ఆంశంను ప్రస్తావించుచు విశ్వాసి స్థితి, మానవుని జన్మ వివిధ దశలతో పోల్చుతు ఉపదేశించిన దాని మొదటి భాగము అనగా అల్లజీన హుమ్ ఫీ సలాతిహిమ్ ఖాషివూన్ ను నేను ప్రవేశపెట్టెదను. దీని వలన అల్లాహ్ కరుణామయ లక్షణములలో మానవుడు ముడిపడి ఉండనిదే మరియు దానిని పొందుటకు కృషి చేయనంత వరకు లేదా తన ఆరాధనలను అల్లాహ్‌తో కలసి యుండుటకు ఒక ప్రయత్నముగా భావించనంత వరకు సత్కార్యాము సత్కార్యముగా నిలువదు. ఆరాధనలు కూడ శాశ్విత ఆరాధనలుగా మారవని తెలియును.

హ(జ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం మరల ఇలా తెల్పిరి. నమాజ్, దైవ స్మరణలో ఒక విశ్వాసికి లభించే దైవభీతి, భయము ఆ విశ్వాసికి మొదటి ఆధ్యాత్మిక దశ లగును. అనగా మృదుత్వము, రోధన, నిరాడంబరత, ఆత్మ విధేయత, వ్యాకులత, వేడిమిని తనలో పుట్టించుకొనుట, ఒక భయకంపిత స్థితిని తనలో కల్పించుకొని వైభవోపేతుడైన అల్లాహ్ వైపు తన హృదయమును ఆకర్షింపజేయుట, ఇదే విషయమును ఈ సూక్తిలో వివరించబడెను. ఖద్ అఫ్‌లహల్ ముమినూన్. అల్లజీన హుమ్ ఫీ సలాతిహిమ్ ఖాషివూన్. అనగా నిశ్చయముగా విశ్వాసులు విజయులైరి. తన ప్రార్దన (కేవలము నమాజ్‌లోనే కాదు, తన అన్ని రకాల దైవ స్మరణ)లలో వినయ, విధేయతలు తెల్పువారు, రోధన , నిరాడంబరత, ఆత్మ విధేయత, వ్యాకులతతో తన పోషకుని స్మరణలో నిమగ్నమగుదురు.
(బరాహీనే అహ్మదియ్య సంపుటి 5, రుహాని ఖజాయిన్ 21, పుట 188)

కావున నమాజ్‌లో లీనమైయ్యేవారు, దైవభీతి గలవారు, ఇతర ఆరాధనలలో కూడ నమాజ్‌లో పాటించిన సూత్రాలనే పాటిస్తూంటారు. ఆ సూత్ర వివరణను నేను ప్రారంభములోనే ఫదకోశపరంగా వివరిస్తూ వచ్చాను, హ(జ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇలా తెల్పారు: ఆరాధనలన్నింటిలో సమాంతరతను పాటిస్తూంటారు, మానవుడు పచార్లు చేస్తున్నప్పుడు కూడ దైవ ధ్యానంలో నిమగ్నమై ఉంటాడు, అట్టి స్థితిలో కూడ వినయంను పాటిస్తూంటాడు. ఎప్పుడైనను ఆరాధనలలో క్రమం తప్పకుండ, అవసరములకు అనుగుణంగా, సందర్భాను సారంగా దైవస్మరణ చేస్తు, అతని ఆజ్ఞలను గుర్తు చేసుకుంటు వినయంతో, భక్తితో జీవనం కొనసాగిస్తుంటారు.

హ(జ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం మరల ఇట్లు తెల్పిరి; నమాజ్‌లో దైవభీతి ఆధ్యాత్మిక వ్యక్తికి ఒక ఇంద్రియమని పవిత్ర ఖుర్‌ఆన్‌ను పరిశీలించిన వారు అర్థము చేసుకొనును. ఇంద్రియము వలే ఆధ్యాత్మికముగా సంపూర్ణ మానవుని లక్షణాలు, ఆధర్మములు ఇందులో దాగియున్నవి (బరాహీనే అహ్మదియ్య సంపుటి 5, రుహాని ఖజాయిన్ 21, పుట 189)

ఇచట నేను తెల్పినట్లు మానవుని పుట్టుక వివిధ దశలతో

ఉదాహరించబడెను. ఇప్పుడు ఆ ఉదాహరణల ప్రస్తావన జరుగుచున్నది. ఇంద్రియము గర్భసంచిలోకి వెళ్ళి బాబుగా పుట్టి, అనంతరము సంపూర్ణ మానవుడిగా సర్వ లక్షణములను పొందును. ఈ విధముగానే ఆధ్యాత్మిక భీతి దశలను అధిగమించుచు ఆధ్యాత్మికంగా కూడ మానవుడు సంపూర్ణమగును.

మరల ఇలా తెల్పిరి;

గర్భసంచిలోనికి ప్రవేశించనంత వరకు ఇంద్రియముకు ప్రమాదముండును. (అనగా గర్భసంచిలో చేరుకునేంత వరకు ప్రమాదము పొంచి యుండును, అల్లాహ్ నియమము మేరకు ఇంద్రియము గర్భములోనే పోషణ పొందుతు ఎదుగును) ఏదేని శ్రమలేకుండ అల్లాహ్ శుభము లభించినచో అది కరుణామయుడి యొక్క స్వభావము వలనే సాధ్యమగును. ఉదా॥ భూమ్యాకాశాలు మొ॥ వాటిని మానవుడి కొరకు అల్లాహ్ సృష్టించెను. లేదా మానవున్ని సృష్టించెను. ఇదంతయు కరుణామయ లక్షణముతో సంభవించినది. కాని ఏదేని కర్మ, ఆరాధన, కృషి, వ్యాయామమునకు ఫలితముగా లభించినచో అది దయాసాగరుని లక్షణము వలన సంభవించినదగును.

మరల ఇలా తెల్పెను; ఈ దైవ విధానమే మానవజాతిలో కూడ కొనసాగుచున్నది. మానవుడు నమాజ్‌లో భయ స్థితిని అవలంభించినప్పుడు దయామయుడి నుండి ప్రయోజనం పొందుటకు అర్హుడగును. ఇంద్రియము, ఆధ్యాత్మిక ఉనికి మొదటి దశలో గల మరియు భయ స్థితిలో తేడా ఏమనగా ఇంద్రియము గర్భసంచి వైపు ఆకర్షితమగును. ఇది దయామయుడైన అల్లాహ్ వైపు ఆకర్షితమగును. గర్భసంచిని ఆకర్షించక ముందు ఇంద్రియము వృదా అయ్యే అవకాశమున్నట్లే, ఈ ఆధ్యాత్మికత కూడ దయామయుడైన అల్లాహ్‌ను ఆకర్షించకముందే, బంధమును ఏర్పర్చుకొనక ముందే నాశనమయ్యే అవకాశమున్నది. (కావున కొన్ని దర్శన నిమిత్త ఆరాధనలు కరుణామయునితో అనుబంధమును ఏర్పర్చుకొనక ముందే నాశనమగును.) మరల ఇట్లు తెల్పిరి: ఏవిధముగానైతే మానవులు ప్రారంభదశలో తమ ప్రార్థనలలో దుఃఖమును, నిశ్చలత్వమును, మరియు వినయ విధేయతలను కల్గి యుండి దైవ ప్రేమికుల వలె ఎన్నో వింతలను ప్రదర్శిస్తుంటారు. అంతే కాక ఎన్నోరకాల కవ్వింపు చర్యలకు పాల్పడుచుంటారు. వాస్తవానికి అనుగ్రహ స్వభావుడైన ఆ కరుణామయుడితో ఎలాంటి అనుబంధము ఏర్పడక పోవడంతో (వీటన్నింటిని ప్రదర్శించినప్పటికి దయాసాగరుడైన అల్లాహ్‌తో ఏర్పడవలసిన అనుబంధము ఏర్పడకపోవడంతో) మరియు అతని అనుగ్రహము వారిని తనవైపు ఆకర్శింపకపోవడం వలన వారి వినయ, విదేయతలు భక్తి శ్రద్ధలన్నియు, వృధా అయిపోతుంటాయి. కొన్ని సందర్భాలలో వారి అడుగులు కూడ తప్పటడగులు వేస్తు చివరికి ఆరంభపు స్థాయి నుండి అథమ స్తాయికి చేరుకోవడం జరుగుతుంది. (ఈ కాలంలో అవతార పురుషులను స్వీకరించి తదపరి ధిక్కరించిన వారి స్థితి ఇలానే ఉంటుంది. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం కాలంలో కూడ ఇలాంటి వారు ఉండేవారు. డాక్టర్ అబ్దుల్ హకీం, అన్ని విధాల పరిజ్ఞానం ఉన్నప్పటికి సద్గుణాలను పొందినప్పటికిచివరికి చేజారిపోవడంతో ధార్మికం నుండే వైదొల్గిన పరిస్థితి ఏర్పడినది.)

మరల ఇలా తెల్పిరి: ఇది ఒక అద్భుతమైన అనుబంధము. ఏవిధముగానైతే శారీరక రూపమును ఇంద్రియపు ప్రథమ స్థాయిగా పేర్కొనబడుతుందో మరియు ఎప్పటి వరకైతే గర్భం వైపు ఆకర్శింపబడి దాని తలపులను తట్టదో అప్పటివరకు దానికి ఎలాంటి ప్రాదాన్యత ఉండదు. అదేవిధముగా ఆధ్యాత్మిక జీవనం కొరకు భక్తిని ప్రథమ స్థాయిగా పేర్కొనడం జరుగుతుంది. ఎప్పటి వరకైతె ధయాసాగరుడైన అల్లాహ్ వైపు ఆకర్శింపబడి అతని సన్నిధిని చేరుకొనడో అప్పటివరకు అట్టి భక్తికి ఎలాంటి ప్రాదాన్యత లభించదు. అల్లాహ్ సహాకారం ఉన్నప్పుడు మాత్రమే మనము అతని సన్నిధిని చేరుకోగలము. దయాసాగరుడితో అనుబంధము ఏర్పడినప్పుడే ఆ భక్తి సఫలం అవుతుంది. లేనిచో అది కేవలం ప్రదర్శింబడునదిగా మాత్రమే మిగులును. మేము చాలా రోధించినను, ఆర్తనాదాలు చేసినను మా ప్రార్థనలు ఆలకించబడలేదు అని కొందరు అంటుంటారు అంటు ఉంటారు. వాస్తవానికి అలాంటి వారందరు వారి స్థితి గతులలో ఇతర అంశములు నెరవేర్చుచున్నారా? లేదా అని పరీక్షించుకోవలసిన అవసరం ఎంతైనా గలదు.

మరల ఇలా తెల్పెను; ఇందు కొసమే తమ జీవితంలో ఏదో ఒక సమయంలో దైవ స్మరణ, నమాజ్‌లలో ఆవేదన చెందుతు, రోధించుచు దైవభీతితో ఆనందమును పొందిన వారినెందరినో మనము వీక్షించి ఉండవచ్చును. కాని ఏదో తెలియని పిశాషం వారిని వెంటాడడం వలన ఒకేసారి శారీరక సుఖాలకు బానిసలై, మరల ప్రపంచ సాధనలో నిమగ్నమై ఆ భావాలన్నింటిని కోల్పోయిరి. ఇది చాలా భయానక స్థితి. ఎందుకనగా వారి భక్తిపూర్వమైన కర్మలు. దయాసాగరుడితో అనుబంధము ఏర్పర్చుకొనక ముందే అవి వృధా అయినవి. అంతేగాక దయా ప్రపూర్ణుడైన అల్లాహ్ ఆత్మీయత అందులో తన ప్రభావంను చూపుటకు పూర్వమే వారి అట్టి స్థితి విచ్ఛలించి, అంతరించి పోతుంది. (జమీమా బరాహీనే అహ్మదియ్యా సంపుటి 5, రుహాని ఖజాయిన్ 21, పుట 188-189)

కావున ఏ ఒక్కరు కూడ తమ ప్రార్థనలు దైవభీతికి చెందుతు ఉన్నతస్థాయికి చేరుకున్నాయి అని ప్రకటించుకోలేరు. ఏవిధముగానైతే నేను ముందే వివరించినట్లు అన్ని భావాలతో అనగా అది వివరణ రూపకంగా, అర్ధరూపకంగా, వ్యాసరూపకంగా పూర్తిగావించబడి ఉండవలెను. ఎప్పుడైతె ఈ భాగములతో అనగా వినయవిధేయతను ప్రదర్శిస్తూ ఆచరించ బడుతాయో అప్పుడే అల్లాహ్ తాలా యొక్క అనుగ్రహము వలన వారికి ఫలాలు అందిస్తుంది. ఏ విధముగానైతే బాహ్యరూపములో ఎప్పుడు గర్భం దాల్చునో, ఎప్పుడు బాలుడు సిద్ధమగునో, ఎప్పుడు జన్మించునో తెలియని విధముగానే హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సాలాం ఇచ్చిన ఈ ఉదాహారణలో రహీమ్ దేవుని రహీమియ్యత్ ఎప్పుడు ఆమోదించి ఫలితము అందించునో అతనికి తెలుయదు. కావున వరసగా ప్రయత్నించవలసిన అవసరం ఎంతైన గలదు.

(ఈ సమయంలో ఏవరిదో ఫోన్ మస్జిద్‌లో మ్రోగడంతో హుజూర్ అన్వర్ ఎవరి ఫోన్ అయితె మ్రోగుతుందో వారు దానిని స్విచ్ ఆఫ్ చేయగలరు. ఇక పై మస్జిద్‌లోనికి ఫోన్‌లు స్విచ్ ఆఫ్ చేసి రాగలరని ఆదేశించిరి)

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సాలాం ఇంద్రియపు ఉదాహరణ నిస్తూ తెల్పిన విధముగా ఇంద్రియము గర్భసంచిలోకి ప్రవేశించి లోపములకు గురి అయ్యే అవకాశమున్నట్లే ఒక్కోసారి దైవభీతికి ఫలితము లభించిన సందేశహరులను స్వీకరించి వీడిన వారి వలె కొన్ని సార్లు అనుమానము పుట్టును, తనకు గర్వము కల్గును. అహంకారము, గర్వమే మరల సత్యాకార్యముల నుండి వారిని దూరము చేయును. దైవ సందేశహరులతో అనుబంధము ఉన్నంత వరకు వారి అనుబంధము కూడ అల్లాహ్‌తో కొనసాగును. ఈ బంధమును వీడగానే అవమాన, దుర్మార్గ బావిలో పడిపోవుదురు. కావున ఎల్లప్పుడు అల్లాహ్ భయమును దృష్టియందుంచుకొనవలెయును. తన అల్ప ప్రయత్యములు ఒకటి, రెండు దుఆల ఆమోదం లేదా పలు సత్య స్వప్నములు పై గర్వపడకూడదు. ఒకటి, రెండు దుఆల ఆమోదం లేదా పలు సత్య స్వప్నములు చూడడంతో మీరు సఫలులైన వారిలో పరిగణించ బడుదురని అల్లాహ్ ఎక్కడ పేర్కొనలేదు.

అల్లాహ్ సామీప్యము పొందేవారు, సఫలమగువారు తమ వినయ విధేయతలను తార స్థాయికి చేర్చినను, వృధా కార్యముల నుండి దూరముండినను, దైవ మార్గములో ఖర్చు చేసినను తమ శీలమును రక్షించుకొనినను తమ ప్రతిజ్ఞలను పూర్తి చేసినను, తమ నమాజుల హక్కు చెల్లించినను వాటిని రక్షించుకొన్నను. ఓ అల్లాహ్ ! మమ్ములను నీ అనుగ్రహముల తెరలో సురక్షితముగా నుంచుము లేనిచో మేము అన్యక్రాంతమగుదుమని అందురు. అల్లాహ్ అనుగ్రహముతోనే అతని రహీమియ్యత్‌ను ఆకర్షించుటకు వరుసగా కృషి చేయును. అమోద స్థాయిని పొందును. రహీమియ్యత్‌ను ఆకర్షించుటకు వరుసగా కృషి చేయవలెను.

అప్పుడే అల్లాహ్ అను[గహములు లభించును. అల్లాహ్ అను[గహముతోనే మానవుడు ఆమోదించ బడును. అంతము [శేష్టమగును.

కావున ఒక స్వచ్ఛమైన విశ్వాసి ఎల్లప్పుడు ఈ సూక్ష్మాంశమును ముందుంచుకొన వలెయును. పై ఆచరణల వలన ఒక విశ్వాసి సఫలుడైనాడని అల్లాహ్ తెల్పినప్పటికి ఆ సఫలతను తమ జీవిత భాగములుగా మరల్చు కొనుటకు [ప్రయత్నించవలెను. మరియు అల్లాహ్ అను[గహం వలన లభించే అభివృద్ధి, అను[గహం తమ [ప్రయత్నముల వలనే సాధ్యమైనవని భావించకూడదు. అంతేగాక [ప్రతి అభివృద్ధి తదుపరి నేను ఏమి సాధించలేదు అని భావించవలెను. ఒకవేళ ఈ స్థితి ఏర్పడినచో మనము అభివృద్ధి చెందుతు వెళ్ళగలము. లేనిచో గర్భంలో [ప్రవేశించి కూడ పరిపూర్ణ పోషణ పొందలేక కొన్ని వారముల తదుపరి వృధా అయ్యే అటువంటి ఇం[ద్రియము వలే మన స్థితికూడ అగును. మన కర్మలు కూడ అల్లాహ్ అను[గహమును తాత్కాలికంగా ఆకర్షించేవి అయినప్పటికి తదుపరి మన దుష్కర్మల వలన వ్యర్ధమై వృధా అవుతుంటాయి.

నేను తెల్పినట్లు మన దృష్టి అంతము వైపు ఉండవలెను. తద్వారా అల్లాహ్ అను[గహముతో అతని కరణను ఆకర్షించుటకు మన [ప్రతి కర్మతో ఒక ఫలము లభించవలెను. ఆరాధనలలో ఎంత వృద్ధి చెందితే అంత వినయమును [ప్రదర్శించవలెను. ఆ౦ హ్జ్రత్ సల్లల్లాహ్ అలైహి వసల్లం [ప్రార్ధనల అందము, భీతిని మనము ఊహించలేము. అయినను వారు కూడ నేను అల్లాహ్ అను[గహముతోనే స్వర్గములో [ప్రవేశించెదను అని తెల్పెను. కావున మరొకరిని వారి కర్మలు ఎలా స్వర్గమునకు తీసుకవెళ్ళును. లేదా అల్లాహ్తో ఎలా రాజీ పడను. ఆ౦ హ్జ్రత్ సల్లల్లాహ్ అలైహి వసల్లంనకు అల్లాహ్ నమ్మకమును కల్గించెను. వారు [ప్రపంచమును సవరించుటకు వచ్చిరి. వారి ఆచరణల వలె మరెవరి ఆచరణలు లేవు. వారు తమ భక్తిని ఎంత మేరకు వృద్ధి చేసుకొనిరనగా నవాఫిల్లో కూడ తమ పాదములు కంపించుచున్న ఆలోచన కూడ కల్గేది కాదు. కావున అల్లాహ్ అను[గహమును ఆకర్షించుటకు [క్రమముగా వినయ విధేయతలలో, భక్తిలో వృద్ధి చెందవలెను. [ప్రతి విశ్వాసికి తన నమాజ్లను ఆరంభించి, ముగించునప్పుడు ఒక స్పష్టమైన మార్పు కన్పించవలెను. నమాజ్ [ప్రారంభించే ముందు అతనిలో ఏదైన గర్వము, అహంకారము ఉన్నచో నమాజ్ ముగిసే సమయం వరకు అతని హృదము ఈ విషయముల నుండి దూరము కావలెను. ఇటులనే ఇతర ఆరాధనలు కలవు. [ప్రతి ఆరాధన ముగింపు అతని గర్వమును అంతము చేసి విధేయతను అవలంభించుటకు మూలం కావలెను. తమ దైనందిన కార్యములలో ఒకరు మరొకరితో వ్యవహర్చి ఏ సందర్భమున అల్లాహ్ [ప్రీతిని పొందుటకు వినయమును [ప్రధర్శించవలెను. కావున మన ఆరాధనలన్నియు మనలను ఉన్నతము వైపునకు తీసుక వెళ్ళునవిగా ఉండవలెయును. తద్వారా అల్లాహ్ దయ అతనికి ఎల్లప్పుడు తాజా, ఆరోగ్యకరమైన ఫలములివ్వవలెను. [ప్రతి రోజు మన బలహీనతలను గుర్తు చేసుకొనుచు అల్లాహ్ అను[గహము కొరకు తాప[త్రయము చెందవలెయును. అల్లాహ్ మనందరిని పశ్చత్తాపము పడువారిగా చేయుగాకా! మన [ప్రతి సత్కర్యాము అల్లాహ్ దృష్టిలో సత్కార్యమై, అల్లాహ్ సంతృప్తిని పొందుటకు కారణము కావలెయును. అల్లాహ్ దృష్టిలో సఫలమగువారిలో మనందరిని చేర్చుకొనుగాకా!

(ఆమీన్)

( 12వ పేజి తరువాత) హ్జ్రత్ ముస్లిహ్ మౌవూద్ రజియల్లాహు అన్హు ఇట్లనిరి. మిస్మరిజమ్ సంకల్ప శక్తి విశ్వాస సంకల్ప శక్తి ఎదుట ఏ స్థాయి కలిగి యుండును. మిస్మరిజమ్ సంకల్ప శక్తి విశ్వాస సంకల్ప శక్తి ఎదుట నిలువలేదు. అల్లాహ్ తాలా [ప్రసాదించిన సంకల్ప శక్తిలో మానవుని సంకల్పశక్తిలో చాలా వ్యత్యాసముండును. (ఏ మస్జిద్లో వారు ఖుత్బా ఇచ్చుచుండిరో ఇట్లనిరి) ఇదే మస్జిద్ ముబారక్లో అనగా పై కప్పున హ్జ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం సమావేశములో కూర్చునే వారు. ఒక సారి వారు సమావేశములో ఉపస్థితులై యుండగా లాహోర్లో ఏదో ఒక కార్యాలయములో కోశాధికారిగా పని చేయుచున్న హిందువు వ్యక్తి మిస్మరిజంలో మంచి నిపుణైడు యుండెను. నేను మిర్జా గారి మీద మిస్మరిజం చేయడంతో వారు సమావేశములో నృత్యము చేయుదురు, తద్వారా (నవూజుబిల్లాహ్) [ప్రజల ముందు వారికి అవమానము జరుగునని ఒక వివాహ బృందముతో అతడు ఖాదియాన్కు వచ్చెను. ఈ సంఘటనను స్వయముగా ఆ హిందువు ఒక అహ్మదీకి వినిపించెను. ఈ పుస్తకము ఫలానా హిందువుకు ఇవ్వగలరని హ్జ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం లాహోర్కు చెందిన ఈ అహ్మదీతో తన పుస్తకము పంపిరి. ఆ అహ్మదీ మి[త్రులు ఆ పుస్తకము అందించిరి. హ్జ్రత్ గారు తమ పుస్తకము మీకెందుకు పంపినారు, మీకు వారితో గల సంబంధమేమిటని అతనితో [ప్రశ్నించిరి. అప్పుడు ఆ హిందువు తన సంఘటన వినిపించెను. నాకు మిస్మరిజంలో ఎంత పైపుణ్యత గలదనగా నేను ఒక తాంగాలో కూర్చొని ఒక వ్యక్తిపై [శద్ధ వేయగా నేను [శద్ధ వేసిన వ్యక్తి తాంగా వెనుక పరుగెత్తుకుంటూ వచ్చును. వాస్తవానికి నేను తెలియదు అతడు నాకు తెలియదు. ఇంకా అతడిట్లు తెలిపెను. ఆర్యా మతమునకు విరుద్ధముగా అనేక పుస్తకములు [వ్రాసినారని మిర్జా గారి గురించి ఆర్యులు, హిందువుల నుండి నేను వినియుంటిని. నేను మిర్జా గారి మీద మిస్మరిజం ద్వారా [ప్రభావము వేయుదనని సంకల్పించితిని. వారు సమావేశములో కూర్చొనియుండగా వారిపై [శద్ధ వేసి వారి అభిమానుల ఎదుట వారికి అవమానము కలిగింతును. నేనొక వివాహము సందర్భమున ఖాదియాన్ వెళ్లినాను. సమావేశము జరుగుచుండెను. ద్వారము వద్ద కూర్చొని నేను [శద్ధ వేయడం మొదలు పెట్టినాను. వారు (హ్జ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం) కొన్ని ఉపదేశములు చేయుచుండిరి. నేను [శద్ధ వేయగా ఎలాంటి [ప్రభావము పడలేదు. వారి సంకల్ప శక్తి కొంత గట్టినదని నేను భావించితిని. అందుకే గతము కంటే అధికముగా నేను [శద్ధ వేయడం మొదలు పెట్టినాను. అయినను వారిపై ఎలాంటి [ప్రభావము పడలేదు. వారు అటులనే మాటలలో నిమగ్నమైయుండిరి. వారి సంకలపశక్తి ఇంకా గట్టిగా యున్నదని నేను ఆలోచించితిని. కనుక నాకు తెలిసినదంతయును ఉపయోగించి నా సర్వ శక్తిని ఉపయోగించినాను. కాని నేను నా శక్తినంతటిని ఉపయోగించి కూర్చొనగా ఒక పులి నా ముందు కూర్చొని యున్నది, అది నాపై దాడు చేయదలచినట్లు నేను చూచినాను. ([ప్రతి సారి ఒక పులి కనిపించేది. కాని చివరి సారి ఆ పులి దాడి చేయదలచినదని కూడ [ప్రస్తావన గలదు. ఏది ఏమైనపకప్పటికి అతడిట్లనెను.) నేను భయపడి నా పాదరక్షలు తీసుకొని అక్కడి నుండి పారిపోయినాను. నేను ద్వారము వద్దకు చేరుకోగా ఈ వ్యక్తి ఎవరో చూడగలరని మిర్జా గారు తన అనుచరులతో అనిరి. అందుకే ఒక వ్యక్తి మెట్ల నుండి నా వెనుక [క్రిందికి దిగెను. అతడు మస్జిద్ సమీపములో యున్న కూడలిలో నన్ను పట్టుకొనెను. అప్పుడు నేను చాలా భయానికి గురి అయినందున పట్టుకొనువారితో నేనిట్లంటిని. నా మెదడు పని చేయడం లేదు, ఇప్పుడు నన్ను వదిలిపెట్టుము. (రాబోవు సంచికలో)


## ప్రవచనములు హ్జ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం

"క్రమం తప్పకుండా నమాజులు చదవండి. కొందరు ఒక్క పూట మాత్రమే నమాజ్ చేస్తారు. నమాజులకు మినహాయింపు లేదని వారు గుర్తుంచుకోగలరు. ఎందుకనగా ప్రవక్తలకు కూడ నమాజులు మినహాయించబడలేదు. ఒక హదీసులో ఇట్లు గలదు. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం వద్దకు ఒక సమూహము వచ్చి నమాజులలో మినహాయింపు కావాలని వేడుకొనిరి. బదులుగా వారిట్లనిరి. ఏ మతములో ఆచరణ లేదో అది వ్యర్ధమే. కనుక ఈ విషయమును గట్టిగా గుర్తుంచుకొని అల్లాహ్ తాలా ఆదేశముల ప్రకారము నడుచుకొనుము." (మల్ఫూజాత్ సంపుటి 1 పుట 263)

దుఆ ఆశించువారు

**SUFI AHMAD** Jama'at Ahmadiyya Penugonda, Dist: West Godawari (Andhra Pradesh)

EDITOR
SYED RASOOL NIYAZ
Mobile. :+91 9493113322
SUB EDITOR:
MUHAMMAD AKBAR
Mobile. :+91 9948692101
e-mail: badartel001@gmail.com

REGISTERED WITH THE REGISTER OF THE NEWS PAPERS FOR INDIA AT NO: PUNTEL/2016/68817
Weekly BADAR Qadian బదర్ వార పత్రిక ఖాదియాన్
Distt: Gurdaspur (Pb.) INDIA Qadian - 143516
POSTAL REG NO GDP-38/2017-2019, Vol. 4. Thursday, 05 sep 2019 Issue No. 36

MANAGER
NAWAB AHMAD
Tel : +91-1872-224757
Mobile. : +91 94170-20616
e-mail:managerbadrqnd@gmail.com
website:www.akhbarbadarqadian.in
www.alislam.org/badr

ANNUAL SUBSCRIPTION:Rs.500/- (Per Issue: 9/- ) (WEIGHT: 20-50, grms / issue)

**(దుఆ ప్రాముఖ్యత)**

దుఆతో ఎలా గొప్ప గొప్ప కార్యములను నెరవేర్చవచ్చునో తెలుపుచు దుఆ ప్రాముఖ్యతను విస్తారముగా వివరించుచు హజ్రత్ ముస్లిహ్ మౌవూద్ రజియల్లాహు అన్‌హు ఒక సారి ఇట్లనిరి. వారు మిస్మరిజం అనగా శ్రద్ధ విద్య గురించి కూడ తెలిపినారు. మిస్మరిజంలో నైపుణ్యం గల వారు కూడ ఈ విద్యతో ప్రజలలో కొన్ని మార్పులు సృష్టించెదరు. కాని అవి తాత్కాలికమై, వ్యక్తిగతమై యుండును. విప్లవాత్మకముగా కూడ ఎలాంటి ప్రయోజనములు కలిగే విధముగా యుండవు. కాని దుఆలను పూర్తి షరతులతో చేసినచో అవి జాతుల భవిష్యత్తును మార్చివేయగలవు.

దీని వివరణలో వారు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఒక సంఘటనను తెలిపినారు. ఇది హజ్రత్ సూఫీ అహ్మద్ జాన్ గురించి గలదు. నేను గత మూడు జుమాల కంటే ముందు కూడ హజ్రత్ సూఫీ అహ్మద్ జాన్ గారు ఒక పీర్ వద్ద యుండి ఎలా సాధన చేసిరో తెలిపియుంటిని. కాని అనంతరం వారికి హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంతు వస్సలాంతో కూడ విశ్వాసము ఏర్పడెను. ప్రకటన కంటే ముందే వారు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం స్థాయిని గుర్తించిరి. ఏది ఏమైనప్పటికి ఇప్పుడు నేను హజ్రత్ ముస్లిహ్ మౌవూద్ రజియల్లాహు అన్‌హు పదాలలో దీని వివరణను ప్రస్తావింతును. శ్రద్ధ విద్యతో ఇతరునిపై ప్రభావము వేయుటకు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఏ స్థాయి ఇచ్చేవారో దీని ద్వారా స్పష్టమగును.

హజ్రత్ ముస్లిహ్ మౌవూద్ రజియల్లాహు అన్‌హు ఇట్లనిరి. శ్రద్ధ విద్య ఏమిటి? కొన్ని ఆటల పేరు మాత్రమే. కాని భూమ్యాకాశములను మార్చివేయ గల ఆయుధము దుఆ. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ప్రకటనకు పూర్వమే బరాహీనె అహ్మదియ్య వ్రాసియుండిరి. అది సత్పురుషులలో పండితులలో చాలా ప్రాచుర్యం పొందినది. పీర్ మన్జూర్ అహ్మద్ గారు, పీర్ ఇఫ్తిఖార్ అహ్మద్ గారి తండ్రి సూఫీ అహ్మద్ జాన్ గారు ఆ కాలములో దైవప్రసన్నులలలో స్థానము పొందియుండిరి. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి కరపత్రమును చదివిన తర్వాత వారు ఉత్త ప్రత్యుత్తరమును వారితో ప్రారంభించిరి. ఎప్పుడైనా లుధ్యానా వచ్చినచో ముందుగానే నాకు తెలుపగలరని కోరికను వ్యక్తపరచిరి. దైవికముగా ఆ రోజులలోనే లుధ్యానా పర్యటించే అవకాశము హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంనకు లభించినది. సూఫీ అహ్మద్ జాన్ గారు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంనకు విందు ఏర్పాటు చేసిరి. విందు తర్వాత హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంనకు వారి గృహము నుండి తిరిగి వచ్చుచుండగా సూఫీ అహ్మద్ జాన్ గారు వెంట వచ్చిరి. వారు (సూఫీ అహ్మద్ జాన్ గారు) రత్తర్ ఛత్తర్ వారికి అభిమానిగా యుండిరి. గత సమీప కాలములో (వారు మాట్లాడుచున్న కాలములో) రత్తర్ ఛత్తర్ గారు భారతీయ మహాపురుషులలో చాలా గొప్ప స్థానము కలిగియుండిరి, ప్రాంతము మొత్తంలో ఖ్యాతి పొందియుండిరి. దైవభీతి, భక్తి శ్రద్ధలతో పాటు వారికి శ్రద్ధ విద్యలో చాలా నైపుణ్యము కలిగియుండిరి. వారు (పీర్ గారు) నమాజ్ చదివినప్పుడు వారు కుడి ఎడమ అనేక రోగులు వరుసలలో కూర్చునేవారు. నమాజ్ తర్వాత వారు సలాం త్రిప్పినప్పుడు కుడి ఎడమ ఊదేవారు కూడ. (దీని ప్రభావము పడేది. శ్రద్ధ విద్య ప్రభావముండును) తద్వారా రోగులకు స్వస్థత కలిగేది.

సూఫీ అహ్మద్ జాన్ గారు పన్నెండు సంవత్సరములు ఈ పీర్ గారి శిష్యరికము పొందిరి, వారు గిర్ని తిప్పించుకున్నారని నేను గత ఖుత్బాలో తెలిపియుంటిని. ఏది ఏమైనప్పటికి హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంతో మార్గములో సూఫీ అహ్మద్ జాన్ గారు ఇట్లు వేడుకొనిరి. నేను ఎన్నో సంవత్సరములు రత్తర్ ఛత్తర్ వారి సేవ చేసినాను. పలితముగా అక్కడి నుండి నాకెంత శక్తి లభించెననగా నా వెనుక వచ్చుచున్న వ్యక్తిపై నేను శ్రద్ధ వేసినచో (మిస్మిరిజం చేసినచో) అతడు అప్పటికిప్పుడే పడిపోవును చూడగలరు. ఇది వినగానే హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం నిలిచి, తన కర్ర కోణముతో భూమిపై ఒక చిహ్నమును ఏర్పరచుచు ఇట్లనిరి. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంపై ప్రత్యేక ఉద్రేక స్థితి ఏర్పడినప్పుడు ఏదో తవ్వుచున్నట్లు ఇలా భూమిపై నిదానముగా తన కర్రను రాకేవారని హజ్రత్ ముస్లిహ్ మౌవూద్ రజియల్లాహు అన్‌హు తెలిపిరి. ఏది ఏమైనప్పటికి హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఆగి, కర్రతో ఇదే విధముగా భూమిని తవ్వడం మొదలు పెట్టి, ఇట్లనిరి. సూఫీ గారు! అతడు పడిపోయినచో దీనితో మీకేమి ప్రయోజనము కలుగును? అతనికేమి ప్రయోజనము కలుగును ? వారు (సూఫీ గారు) నిజముగనే దైవ సన్నిహితులు అయినందున అల్లాహ్ తాలా వారికి దూరదృష్టి కలిగించెను. అందుకే ఈ విషయము వినగానే వారిపై ప్రభావము చూపెను. నేడు నేను ఈ విద్య నుండి పశ్చత్తాపము తెలుపుచున్నానను, ఇది ప్రాపంచిక విషయము, ధార్మిక విషయము కాదని నాకర్థమైనదని వారనిరి. అనంతరం ఈ విద్య ఇస్లాంకు ప్రత్యేకమైనది కాదు, ఎవైహజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఎవరైనా హిందువు, క్రైస్తవుడు ఈ విద్యలో నైపుణ్యం పొందగోరినచో పొందవచ్చును. అందుకే నేటి నుండి నా అభిమానులు ఎవరు కూడ దీనిని ఇస్లాం భాగముగా భావించకూడదు. కాని ప్రాపంచిక విద్యగా బావించి చేయదలచినచో చేయవచ్చునని వారొక కరపత్రము జారీ చేసిరి.

హజ్రత్ ముస్లిహ్ మౌవూద్ రజియల్లాహు అన్‌హు ఇట్లనిరి. అల్లాహ్ తాలా వారికి దూరదృష్టి కలిగించెనని నేను చెప్పియుంటిని. ఇందుకు మన వద్ద ఒక ఆశ్చర్యకర సాక్ష్యము గలదు. అదేమనగా హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇంకా ప్రకటన చేయక పూర్వము బరాహీనె అహ్మదియ్య మాత్రమే వ్రాసి యుండిరి. ఈ వ్యక్తి మసీహ్ మౌవూద్ అగునని వారు అర్థము చేసుకొనిరి. తాను ఏదో ఒక ప్రకటన చేయుదురని హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంకు కూడ అప్పటికి తెలియలేదు. ఆ రోజులలోనే వారు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంనకు ఉత్తరములో ఒక పద్య పంక్తి వ్రాసిరి. గతములో కూడ నేనీ పంక్తిని ప్రస్తావించినాను.

హం మరీజొంకి హై తుమీపే నిగాహ్ తుమ్ మసీహా బనో ఖుదా కే లియే

అనగా మా లాంటి రోగులకు మీరే ఆశాదీపం. దేవుని నామమున మీరు మా కొరకు మసీహా (వైద్యులు)గా మారగలరు.

హజ్రత్ ముస్లిహ్ మౌవూద్ రజియల్లాహు అన్‌హు ఇట్లనిరి. వారు దైవ స్వప్నములు చూసేవారని ఈ విషయము తెలుపును. ఈ వ్యక్తి మసీహ్ మౌవూద్ కాబోవుచున్నాడని అల్లాహ్ తాలా వారికి తెలిపియుండెను. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ప్రకటన కంటే ముందే వారు మృతి చెందిరి. కాని హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ప్రకటన చేయుదురు వారిని విశ్వసించుటలో మీరు ఆలస్యము చేయకూడదని వారు సంతానాన్ని ఆదేశించియుంటిరి. వారి గురించి మరింత పరిచయము ఏమనగా హజ్రత్ ఖలీఫతుల్ మసీహుల్ అవ్వల్ వివాహము కూడ వారి కుటుంబములో అయినదని హజ్రత్ ముస్లిహ్ మౌవూద్ రజియల్లాహు అన్‌హు వ్రాసిరి.

(ఖుత్బాతె మహ్మూద్ సంపుటి 17 పుట 101 నుండి 103)

హజ్రత్ ఖలీఫతుల్ మసీహుల్ అవ్వల్ రజియల్లాహు అన్‌హు వారి అల్లుడు.

(11వ పేజిలో చదువుము)

Printed & Published by: Jameel Ahmed Nasir on behalf of Nigran Board of Badar. Name of Owner: Nigran Board of Badar. And printed at Fazle-Umar Printing Press. Harchowal Road, Qadian, Distt. Gurdaspur-143516, Punjab. And published at office of Weekly Badar Mohallah - Ahmadiyya, Qadian Distt. Gsp-143516, Punjab. India. Editor:Syed Rasool Niyaz